లీకేజీ వాటర్ ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

వుదయం న్యూస్ శివ్వంపేట
సెప్టెంబర్ 25....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద కొంతకాలంగా వాటర్ లీకేజ్ కావడంతో రోడ్డు పక్కన చిత్తడిగా ఏర్పడుతుంది. బస్టాండు అపరిశుభ్రతంగా ఉండడంతో బస్టాండ్ వద్ద మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజీని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ వారి సిబ్బందితో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్. ఎంపీ ఓ తిరుపతిరెడ్డి. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

పరిమితికి మించి స్లాబ్ నిర్మిస్తే బిల్లులు నిలిపివేత
హౌసింగ్ ఏఈ వంశీ హెచ్చరిక
అయిజ, సెప్టెంబర్ 25
(వుదయం ప్రతినిధి)

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు,పరిమితులకు లోబడి ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని హౌసింగ్ ఏఈ వంశీ సూచించారు. శుక్రవారం అయిజ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.ఇంటి నిర్మాణంలో బేస్‌మెంట్, స్లాబ్ విస్తీర్ణ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని ఏఈ తెలిపారు. లబ్ధిదారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం నిర్దేశించిన పరిమితుల్లోనే ఇళ్ల నిర్మాణం చేపట్టేలా నిబంధనలు రూపొందించామని పేర్కొన్నారు.

బేస్‌మెంట్‌కు 25 శాతం మాత్రమే అదనంగా స్లాబ్

లబ్ధిదారుడు నిర్మించే బేస్‌మెంట్ విస్తీర్ణానికి గరిష్టంగా 25 శాతం మాత్రమే అదనంగా స్లాబ్ విస్తీర్ణం ఉండాలని ఏఈ స్పష్టం చేశారు. ఉదాహరణకు 400 చదరపు అడుగుల బేస్‌మెంట్‌కు గరిష్టంగా 500 చదరపు అడుగుల స్లాబ్, 500 చదరపు అడుగుల బేస్‌మెంట్‌కు 625 చదరపు అడుగుల స్లాబ్, 600 చదరపు అడుగుల బేస్‌మెంట్‌కు గరిష్టంగా 750 చదరపు అడుగుల స్లాబ్ మాత్రమే నిర్మించుకోవాలని తెలిపారు.అనుమతించబడిన పరిమితికి మించి స్లాబ్ నిర్మిస్తే సంబంధిత స్లాబ్ దశ బిల్లుతో పాటు తదుపరి దశల బిల్లులు కూడా నిబంధనల ప్రకారం తిరస్కరించబడే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైతే ఇంటి మంజూరును రద్దు చేసే చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.

అదనపు పిల్లర్లు, అనధికార నిర్మాణాలు వద్దు

స్లాబ్ వేసిన అనంతరం అదనంగా పిల్లర్లు, కాలమ్స్ ఏర్పాటు చేసి ఇంటి విస్తీర్ణాన్ని పెంచడం అనధికార నిర్మాణంగా పరిగణించబడుతుందని ఏఈ వంశీ స్పష్టం చేశారు.లబ్ధిదారులు తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,ప్రభుత్వం నిర్దేశించిన పరిమితుల్లోనే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. నిర్ణీత సమయంలో నిర్మాణ పనులు ప్రారంభించని పక్షంలో మంజూరులను రద్దు చేసే చర్యలు చేపట్టనున్నట్లు ఏఈ వంశీ తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 25, వుదయం:

అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఆసరా పెన్షన్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మిరుదొడ్డి ఎంపీడీవో వినోద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని అందే గ్రామంలో నూతన ఆసరా పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను శుక్రవారం ఆయన ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఇప్పటికే ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పునఃపరిశీలిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులైన వారి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు వెల్లడించారు. పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హులైన వారికి త్వరలోనే ఆసరా పెన్షన్లు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు అధికారుల పరిశీలనకు అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్యుల కీర్తనలకు ప్రత్యక్షమైన శ్రీ వేంకటేశ్వర స్వామి

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 24(వుదయం ప్రతినిధి)

నారాయణపేట పట్టణంలోని శ్రీరామ్ సాయి యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి ఆర్టిస్ట్ వి రాములు ప్రత్యేకంగా అలంకరించిన వినాయక విగ్రహం పలువురిని ఆకర్షించింది. తొలి తెలుగు వగ్గేయ్య కారుడు అన్నమాచార్యుల కీర్తనలకు పరవశించి ప్రత్యక్షమైన శ్రీ వెంకటేశ్వర స్వామి అలంకరణ కళ్లకు కట్టినట్లు ఉండడంతో పలువురిని ఆకట్టుకుంది. తొమ్మిది రోజులపాటు ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జిల్లా కేంద్రంలో నిర్వహించారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో వినాయకులను నిమజ్జనం చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దేశం కోసం జీవించిన మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ

అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకురావడమే ఘన నివాళి
బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి
గద్వాల, సెప్టెంబర్ 25
(వుదయం కరస్పాండెంట్)

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశం, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప జాతీయవాది అని బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీకే స్నిగ్ధారెడ్డి మాట్లాడుతూ..6 సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే నిజమైన దేశాభివృద్ధి అనే అంత్యోదయ సిద్ధాంతాన్ని దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించారని తెలిపారు. భారతీయ సంస్కృతి, జాతీయత, సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన ఆలోచనలు, త్యాగాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని అన్నారు.

భారతీయ జీవన విధానానికి అనుగుణమైన ఆలోచనా విధానం

ఏకాత్మ మానవతావాదం ద్వారా భారతీయ జీవన విధానానికి అనుగుణమైన రాజకీయ, సామాజిక ఆలోచనా విధానాన్ని దేశానికి అందించిన మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని స్నిగ్ధారెడ్డి పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందేలా పనిచేయడం, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం, దేశ ప్రగతిని లక్ష్యంగా చేసుకోవడం బీజేపీ కార్యకర్తల కర్తవ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, గద్వాల పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొడ్డెమ్మ ఎందుకు చేసుకుంటారు ? బతుకమ్మకు ముందు వచ్చే దీని విశిష్టత ఏంటి?

వివరించి చెప్పిన వేద పండితులు ప్రసన్నాంజనేయ శర్మ.....
వుదయం న్యూస్ శివ్వంపేట
సెప్టెంబర్ 25....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ పరిధిలో దట్టమైన అడవి చుట్టూరా ఎత్తైన కొండలు పక్కనే తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి ఆనుకొని స్వయంభూగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు వేద పండితులు ప్రసన్నాంజనేయ శర్మ తెలంగాణ సంస్కృతిలో ఒకటైన బొడ్డెమ్మల పున్నం అంటే ఏమిటి దాని విశిష్టత గురించి ఇలా వివరించారు.

తెలంగాణలో కొన్ని పండుగలకు ప్రత్యేక విశిష్టత కలిగి ఉంటుంది. సంస్కృతి సంప్రదాయాలు అన్ని పకృతి తో ముడిపడి ఉంటాయి. అలాంటి పండుగల్లో బొడ్డెమ్మ పండుగ ఒకటి. ఇది తెలంగాణలో అతిపెద్ద పండుగ అయినా బతుకమ్మకు ముందు వస్తుంది. బతుకమ్మకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో బొడ్డెమ్మకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తారు మహిళలు. బొడ్డెమ్మను ఆడవాళ్లు ఆడుతారు. బాలికల నుంచి పెద్ద వాళ్ల వరకు ప్రతి పూట ఆడుతుంటారు. దీని మట్టితో తయారు చేస్తారు లేదా పేడతో పలు రకాల పువ్వులతో అందంగా అలంకరిస్తారు. భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమిని బొడ్డెమ్మ పున్నమి అని అంటారు. ఈ మట్టిపూల పండుగను సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి వరకు వాడతారు. ఆ గల్లీలో ఉండే మహిళలంతా ఆటపాటల్లో పాల్గొంటారు. కొన్ని ఫ్యామిలీస్ లో అయితే దీని ఒక నోములా కొలుస్తారు. వైవాహిక జీవితం బాగుండాలని గౌరీదేవికి నోము చేస్తారు తొమ్మిదవ రోజు స్థానికంగా ఉన్న కుంటల్లో లేదా చెరువుల్లో వినాయకుడి గివలె నిమజ్జనం చేస్తారు. బొడ్డెమ్మను రకరకాల పేర్లతో పిలుస్తారు. పీట బొడ్డెమ్మ. పందిరి బొడ్డెమ్మ. గుంట బడ్డెమ్మ. బాయ్ బుడ్డెమ్మ. అంతరాల బొడ్డెమ్మ అనేది పేర్లతో పిలుస్తారు. ఇక బొడ్డెమ్మ వేడుకలు హుర్తికాగానే నెక్స్ట్ డే అమావాస్య రోజున మహిళలకు ఇష్టమైన బతుకమ్మ పండుగ వేడుకలు స్టార్ట్ అవుతాయి. బతుకమ్మకు తొమ్మిది రోజులు ఆడవాళ్లంతా సెలబ్రేట్ చేసుకుంటారు. చివర రోజు అయితే మహిళలు పట్టు చీరలు నగలు ధరించి అట్రక్షన్ గా నిలుస్తారు. బొడ్డెమ్మ నుంచి బతుకమ్మ వరకు 20 రోజులు మొత్తం పండగ వాతావరణం ఉట్టిపడుతుంది. ఈ పండగలు తెలంగాణలో అతిపెద్ద ఉత్సవాలుగా గ్రామాల్లో తెలంగాణ వ్యాప్తంగా జరుపుకుంటారని తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిన బతుకమ్మ పండుగ అని అంటారు. ఈ సంవత్సరం ఉత్సాహంగా ఉల్లాసంగా ఈ వేడుకలు జరుపుకోవాలని స్వయంభూగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తూ మీ అందరిని చల్లగా చూడాలని వేడుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమి ప్రాముఖ్యత

వివరించి చెప్పిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్....
వుదయం న్యూస్ శివ్వంపేట
సెప్టెంబర్ 25....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ విశ్వయోగి విశ్వం జి మహారాజ్ ప్రియ శిష్యులు పెద్దగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ నేటి పౌర్ణమి విశిష్టత గురించి ఆయన ఇలా వివరించారు. త్రిమూర్తుల అవతారమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి ఆలయం మన గ్రామంలో మన గురుపీఠంలో కొలువుదీరి ఉన్నారు. నేటి పౌర్ణమి విష్ణుమూర్తికి అతి పవిత్రమైన రోజు పౌర్ణమి కనుక శ్రీ దత్తాత్రేయ అవతారంలో విష్ణుమూర్తి ఉండడం విశేషం నేటి పౌర్ణమిన మనమందరం శ్రీ గురు పీఠం లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామికి అభిషేకం అర్చన సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయించడం అతి ప్రాముఖ్యమని ఈ విశిష్టత ఏంటో ఆయన మాటల్లో విందాం.

లక్ష్మీనారాయణ పూజ.

ఈ పవిత్రమైన రోజున శ్రీమన్నారాయణుడు (విష్ణుమూర్తి) మరియు లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడం చాలా మంచిదని వారన్నారు. ఈరోజున దినస్నానం చేసి పేదలకు హారం వస్త్రాలు పండ్లు దానం చేయడం వల్ల విశేష పుణ్యఫలం లభిస్తుంది. భాద్రపద పౌర్ణమి రోజే లేదా దీని మరుసటి రోజు నుంచి పితృ పక్షం మహాలయ పక్షాలు. ప్రారంభమవుతాయి పూర్వీకులకు తర్పణాలు పెద్దకర్మలు ఆచరించడానికి ఈ కాలం ప్రాముఖ్యమైనది. ఈ పౌర్ణమి రోజున చంద్రుడు పూర్వభద్ర లేదా ఉత్తర భారత నక్షత్రంలో సంచరిస్తాడు. అందుకే ఈ మాసానికి బాధపద అనే పేరు వచ్చింది మనసు ప్రశాంతంగా ఉండటానికి ఆధ్యాత్మిక చింతన పెరగడానికి ఈరోజు ఉపవాసం ధ్యానం మంత్ర జపం చేస్తారు. చంద్రునికి అర్ఘ్యం ప్రధానం. దానధర్మాల ప్రాముఖ్యత. భాద్రపద పౌర్ణమి రాత్రి సమయంలో చంద్ర దేవునికి అర్ఘ్యం సమర్పించడం శ్రేయస్కరం. చంద్రోదయం అయిన తరువాత ఒక పాత్రలో శుభ్రమైన నీటిని తీసుకుని అందులో కొద్దిగా పచ్చి పాలు కలిపి చంద్రుడికి సమర్పిస్తారు. పూర్ణిమ రోజున చంద్రుడు తన పూర్తి కలలతో ప్రకాశిస్తాడు కాబట్టి ఆ సమయంలో అర్ఘ్యం ఇవ్వడం వల్ల మనశ్శాంతి లభిస్తుంది. కనుక ఈ పౌర్ణమి రోజు శ్రీకూరు పీఠం లోని దత్తాత్రేయ మహాస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్దగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పీఏసీఎస్‌లు పనిచేయాలి

తాండూరు అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
తాండూరు, సెప్టెంబర్ 25
(వుదయం ప్రతినిధి):

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నూతన పీఏసీఎస్ పాలకవర్గాలకు సూచించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని సల్లా గార్డెన్స్‌లో ఎల్కకన్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా జనార్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా రాము, నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు మరింత మేలు జరిగేలా పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించి సొసైటీకి, పాలకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గతంలో సహకార సంఘాలపై ప్రజల్లో భిన్నమైన అభిప్రాయాలు ఉండేవని, ప్రస్తుతం సొసైటీలపై రైతులకు మంచి నమ్మకం ఏర్పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగితాలపై ఉన్న రికార్డులను డిజిటలైజ్ చేశామని, రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాలు అందిస్తున్నామని తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

కోట్పల్లి, జుంటుపల్లి, శ్రీరాముల వారి ప్రాజెక్టులను అభివృద్ధి చేసి, రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. తాండూరు పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కాగ్నా నది నుంచి రూ.110 కోట్లతో తాగునీరు అందించే అవసరమైన సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. ఏడాది లోపు అన్ని మండలాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతుల సంక్షేమం, ప్రజల అభివృద్ధి, తాండూరు నియోజకవర్గప్రగతే అందరి లక్ష్యమని పేర్కొంటూ, అందరూ సమష్టిగా పనిచేసి తాండూరును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధారసింగ్, మున్సిపల్ చైర్మన్ నిరంజ బాల్ రెడ్డి,ఉత్తం చంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్ యేసయ్య డివిజన్ కన్వీనర్ కర్ణం పురుషోత్తం రావు, మార్కెట్ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి,సిరిగిరిపేట సాయిరెడ్డి, అయినెల్లి రామకృష్ణారెడ్డి, రెడ్డిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు రాజకుమార్, మైపాల్, మైపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ డివిజన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జై నాగప్ప, తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

గూడెం గ్రామంలో భక్తి శ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం కార్యక్రమం

సనాతన ధర్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో
చిన్నంబావి మండలం 25
వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.భక్తుల జయజయధ్వానాలు, వినాయక నామస్మరణలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.“భక్తి.. శ్రద్ధ.. ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు” సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా కమిటీ సభ్యులు, యువత సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, చివరగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా సాగాయని కమిటీ సభ్యులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమంలో సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యులు మద్దూరి నాగరాజు కుటుంబ సభ్యులు, మధకం కురుమయ్య కుటుంబ సభ్యులు, తోట బాలకృష్ణ కుటుంబ సభ్యులు, మేకల శివుడు కుటుంబ సభ్యులు, మద్దూరి ప్రవీణ్ కుటుంబ సభ్యులు,మేకల సతీష్ యాదవ్ కుటుంబ సభ్యులు, గొందిపర్ల మూర్తి బాలకృష్ణ బాలపీరు కుటుంబ సభ్యులు, మద్దూరి సత్తయ్య కుటుంబ సభ్యులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

నేడే బొడ్డెమ్మలకున్నం

వేద పండితులు శాస్త్రుల వామన శర్మ.....
వుదయం న్యూస్ శివ్వంపేట
సెప్టెంబర్ 25.....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల వాస్తవ్యులు వేద పండితులు మహర్షి గురువులు శాస్త్రుల వామన శర్మ బొడ్డెమ్మల పున్నం విశిష్టతను గురించి ఆయన ఇలా వివరించారు.నేటి పౌర్ణమి బొడ్డెమ్మల పున్నం అంటారు.బొడ్డెమ్మల పండుగ అనేది తెలంగాణ సంస్కృతి. సంప్రదాయాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక పకృతి పండుగ.

భాద్రపద మాసంలో వచ్చే ఈ పౌర్ణమి బొడ్డెమ్మ పున్నమి అని పిలుస్తారు. విశ్వ విఖ్యాత బతుకమ్మ పండుగ ప్రారంభానికి ముందు. భాద్రపద బవుల పంచమి నుండి మహాలయ అమావాస్య పెద్దరామాస వరకు 9 రోజులపాటు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అని అర్థం.

ఈ పండు యొక్క ముఖ్య విశేషాలు మరియు ప్రాముఖ్యత .

కన్నెపిల్లల సౌభాగ్య పండుగ బతుకమ్మ పండుగను ముత్తైదువులు వివాహకులు ప్రధానంగా జరుపుకుంటే బొడ్డెమ్మ పండుగను కేవలం బాలికలు పెళ్ళికాని అమ్మాయిలు కన్నెపిల్లలు మాత్రమే జరుపుకుంటారు. తమకు మంచి భర్త లభించాలని సుఖసంతోషాలతో సాగాలని బాలికలు ఆ గౌరీదేవిని బొడ్డెమ్మను భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటారు.

ప్రకృతితో విడదీయరాని బంధం.

ఇది పూర్తిగా మట్టి పూలతో ముడిపడిన పకృతి పండుగ పుట్ట మట్టిని తెచ్చి 5 లేదా 9 అంతస్తుల చిన్న గోపురం ఆకారంలో బొడ్డెమ్మను తయారు చేస్తారు. దీనిని పసుపు కుంకుమలతో పాటు తంగేడు గునుక కట్ట వంటి స్థానిక పూలతో అందంగా అలంకరిస్తారు బొడ్డెమ్మను లక్ష్మీదేవిగా పసుపు ముద్దను గౌరమ్మగా భావించి పూజిస్తారు.

ఐదు రకాల బొడ్డెమ్మలు.

చేసే విధానాన్ని ఉంచే ప్రదేశాన్ని బట్టి బొడ్డెమ్మలు ఐదు రకాలుగా ఉంటాయి. పీట బొడ్డెమ్మ పీటపై మట్టితో గోపురంల చేయడం. గుంట బొడ్డెమ్మ ప్రాంగణంలో గుంత తీసి చుట్టూ అలంకరించడం. పందిరి బొడ్డెమ్మ చిన్న పందిరి చేసి దాని కింద ప్రతిష్టించడం.

బాయ్ బొడ్డెమ్మ బావి ఆకారంలో మట్టితో అమర్చడం. అంతరాల బొడ్డెమ్మ ఎత్తైన వేదికపై ఉంచడం.

ఆటపాటల సంబరం

ప్రతిరోజు సాయంత్రం వేళల్లో కన్నెపిల్లలంతా ఒక చోటికి చేరి తాము చేసిన బొడ్డెమ్మలను మధ్యలో ఉంచి దాని చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ జానపద పాటలు పాడుతారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్. నీ బిడ్డలెందరో కాల్. మావారు వచ్చిరి ఉయ్యాలో. మీవారు వచ్చారా ఉయ్యాలో. వంటి సాంప్రదాయ పాటలతో వీరులన్నీ మారుమోగుతాయి అని వారు చక్కగా వివరించారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ 46వ వ్యవస్థాపక దినోత్సవం

మల్దకల్ శాఖలో వేడుకలు.. రూ.2 కోట్ల స్వయం సహాయక సంఘాల రుణాల పంపిణీ
ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం: ఏజీఎం ఎ. మురళీకృష్ణ
మల్దకల్, సెప్టెంబర్ 25
(వుదయం కరస్పాండెంట్)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్దకల్ శాఖ 46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. 1980 సెప్టెంబర్ 25న ప్రారంభమైన మల్దకల్ శాఖ 46 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ. మురళీకృష్ణ హాజరై శాఖ సిబ్బంది, ఖాతాదారులకు వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మల్దకల్ శాఖ అందిస్తున్న సేవలను, సాధించిన వ్యాపార వృద్ధిని ఆయన అభినందించారు. ప్రస్తుతం శాఖలో రూ.38 కోట్లకు పైగా డిపాజిట్లు, రూ.116 కోట్లకు పైగా రుణాలు ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తూ నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల రుణాలు

వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. స్థానిక ఆలయ చైర్మన్ ప్రహ్లాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహక

పావని భౌతిక కాయానికి ఎమ్మెల్యే విజయుడు నివాళులు

కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే
అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్‌తో కలిసి నివాళులర్పణ

అయిజ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని 9వ వార్డుకు చెందిన మాల పావని (20) మృతి చెందడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పావని గురువారం సాయంత్రం మృతి చెందింది.విషయం తెలుసుకున్న అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు శుక్రవారం పావని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే విజయుడు, మాల పావని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ కూడా పావని భౌతిక కాయానికి నివాళులర్పించారు.ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్నాయకులు న్యాయవాది వేమారెడ్డి, మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత కోఆప్షన్ సభ్యుడు నాగన్న గౌడ్, కోఆప్షన్ సభ్యుడు మౌల, కౌన్సిలర్ శివ, డాక్టర్ కృష్ణ, సీనియర్ నాయకులు భద్రయ్య, జోల్లబాయి, బీఆర్ఎస్వీ అయిజ మండల అధ్యక్షుడు మత్తలి, లెనిన్ బాబు, అశ్వ మారెప్ప, వడ్ల వీరేష్, నరేష్, వీరేష్, నాగరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 25ను రద్దు చేయాలి

ఎఫ్ఎల్ఎన్ పేరుతో ప్రాథమిక ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెంచొద్దు
ఇందుప్రియల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుల నిరసన

దౌల్తాబాద్ సెప్టెంబర్ 25(వుదయం):

ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెంచే చర్యలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఎస్‌జీటీ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. జీవో నంబర్ 25ను రద్దు చేయాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించేలా నిబంధనలను సవరించాలని కోరుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఇందుప్రియల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతబట్టి 'సేవ్ ప్రైమరీ టీచర్-సేవ్ ప్రైమరీ స్కూల్' నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుడు-విద్యార్థి నిష్పత్తిని 1:20కి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ (ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం) పేరుతో ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అదనపు పనిభారం మోపడం సరికాదన్నారు.

ఇటీవల జగిత్యాల జిల్లా సిల్వకోడూర్ పాఠశాల ఉపాధ్యాయుడు ప్రశాంత్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయ సంఘం దౌల్తాబాద్ మండల శాఖ అధ్యక్షుడు విస్లావత్ దేవీసింగ్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచే చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, బోధనేతర బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గమనిక: జగిత్యాల జిల్లా సిల్వకోడూర్ ఘటనకు సంబంధించి మీరు ఇచ్చిన వివరాలను వార్తలో ఉపాధ్యాయుల నిరసనకు సంబంధించిన నేపథ్యంగా మాత్రమే పేర్కొన్నాను.

డిజిటల్ రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట సెప్టెంబర్ 24(వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం ఉట్కూర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ద్వారా సర్వే మ్యాప్‌తో పాటు ప్రత్యేక భూధార్ నంబర్ ఆధారంగా శాశ్వత భూ హక్కుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. మొదటి విడతలో వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలోని 45 సర్వే నంబర్ల పరిధిలో 646.39 ఎకరాల్లో రెవెన్యూ రీ-సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు వాస్తవంగా అనుభవిస్తున్న భూమి విస్తీర్ణం ఆధారంగా సమగ్రంగా సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా గ్రామం మొత్తం సరిహద్దులను (విలేజ్ బౌండరీ) గుర్తించి, అనంతరం గ్రామకంఠం సరిహద్దులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, ప్రభుత్వ భూముల్లో రైతుల వారీగా ఉన్న పొజిషన్, ఆ తర్వాత పట్టా భూముల్లో రైతుల వారీగా సర్వే నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. రీ-సర్వే ప్రక్రియ ప్రారంభానికి ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, అనంతరం గ్రామంలో టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించి, నిర్దిష్ట ప్రకారం రీ-సర్వే ప్రక్రియను చేపడతామని తెలిపారు. రైతులు, ప్రజలు రీ-సర్వే ప్రక్రియకు సహకరించి తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమం లో తహసిల్దార్ అశోక్ కుమార్, సర్వేయర్ జయ శంకర్, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి జాతీయ స్థాయి వాలీబాల్ మాజీ క్రీడాకారుడు స్వామి ఎంట్రీ

ప్రజాసేవే లక్ష్యం.. యువత సమస్యలపై నిరంతర పోరాటం...
స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి.. అయినా వెనుకడుగు వేయని యువనేత ...
క్రీడా స్ఫూర్తితో ప్రజా జీవితంలో ముందుకు సాగుతున్న స్వామి

దౌల్తాబాద్ సెప్టెంబర్ 25(వుదయం):

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో జన్మించినక్రీడా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు స్వామి రాజకీయ రంగంలోకి అడుగు పెట్టి ప్రజాసేవను తన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. క్రీడా మైదానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న ఆయన.. అదే పట్టుదల, క్రమశిక్షణ, పోరాట స్ఫూర్తితో ప్రజా జీవితంలోనూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించడం, క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించడం వంటి అంశాలకు స్వామి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలు తనకు పదవి కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే వేదికగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు.

స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి.. అయినా నిరుత్సాహం లేదు

రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్వామి ఎన్నికల బరిలో కూడా నిలిచారు. అయితే స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని ఎదుర్కొన్నారు. సాధారణంగా ఎన్నికల ఫలితం అనుకూలంగా రాకపోతే చాలామంది రాజకీయాలకు దూరమవుతారు. కానీ స్వామి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజల మధ్యే కొనసాగుతున్నారు.ఎన్నికల ఫలితాన్ని ఒక అనుభవంగా తీసుకుని, ప్రజలతో మరింతగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. గెలుపు, ఓటములు రాజకీయ ప్రయాణంలో సహజమని భావిస్తూ ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

యువత సమస్యలపై ప్రత్యేకదృష్టి

ప్రస్తుత పరిస్థితుల్లో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, అవకాశాల కొరత, క్రీడా రంగంలో సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని వాటి సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తనకు చిన్న వయసులో క్రీడల్లో. ఇటు రాజకీయాల్లో మంచి ఆదరణ లభించడం ఎంతో సంతోషం కలిగించినదని. మండల కేంద్రం ప్రజలు సమస్యలుమ పరిష్కారం కోసం ఎల్లప్పుడూ నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతే ప్రభుత్వ లక్ష్యం

*** ప్రతి గ్రామంలో ఉల్లాస్ నవభారత సాక్షరత పరీక్షలు నిర్వహించాలి**
*** మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**

దౌల్తాబాద్ సెప్టెంబర్ 25(వుదయం):

మండలంలోని ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతాన్ని పెంచి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు అన్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఉల్లాస్ నవభారత సాక్షరత పరీక్షలను ప్రతి గ్రామంలో తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

ఆదివారం ఉదయం గ్రామాల్లోని పాఠశాల ఆవరణల్లో గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షుల ఆధ్వర్యంలో సాక్షరత పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు, రాయడం, ప్రాథమిక పరిజ్ఞానం అందించేందుకు సాక్షరత కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు, అవసరమైన సామగ్రిని దౌల్తాబాద్ మండల సమాఖ్య భవనం నుంచి సంబంధిత గ్రామాలకు అందజేయనున్నట్లు తెలిపారు.

అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, మహిళా సమాఖ్యలు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని గజ్జెల కనకరాజు కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మహిపాల్, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా ఫార్మసిస్టులకు డీఎంహెచ్ఓ ప్రశంసలు

మహబూబ్ నగర్

శుక్రవారం రోజు "ప్రపంచ ఫార్మసిస్ట్ దినం"(World pharmacist Day) పురస్కరించుకుని పాత డి ఎమ్ హెచ్ ఓ కార్యాలయములో సమావేశం నిర్వహించడం జరిగింది.అంతకు ముందు కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా DMHO శ్రీ డా.ఏ .శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆసుపత్రి మరియు ఆరోగ్య వ్యవస్థలో ఫార్మసీ అధికారుల పాత్ర కీలకమైనది మరియు అత్యంత ముఖ్యమైనదని తెలిపారు.ఫార్మసీ అధికారులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఆసుపత్రులు మరియు ఆరోగ్య సేవలు సజావుగా కొనసాగడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఫార్మసీ అధికారులు అంకితభావంతో బాధ్యత,నిబద్ధతలతో రోగులకు సేవలు అందించాలని తెలిపారు.ఫార్మసీ సూపర్‌వైజర్‌గా గతంలో ఆమె అందించిన విలువైన సేవలకు గుర్తింపుగా శ్రీమతి రాధా భాయి గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా. విద్య - సీహెచ్ఐ కోఆర్డినేటర్డా. శివకాంత్ - ఎం.హెచ్.ఎన్. నోడల్ అధికారి, మరియు జిల్లా లోని PHC లకు చెందిన ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీ 5వ విడత సోషల్ ఆడిట్
వనపర్తి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి రామేశ్వర్ రెడ్డి
వనపర్తి జిల్లా అడిషనల్ ఏపీడి సయ్యద్ సుల్తాన్

చిన్నంబావి మండలం 25 వు దయం రిపోర్టర్

చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, ఖర్చులు, కూలీలకు అందిన వేతనాలు తదితర అంశాలను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమం చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) రామేశ్వర్ రెడ్డి, అడిషనల్ ఏపీడీ సయ్యద్ సుల్తాన్ పాల్గొని సామాజిక తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత, జవాబు దారీతనం కోసం సామాజిక తనిఖీలు ఎంతో కీలకం. నిధుల వినియోగం, పనుల అమలు వివరాలను ప్రజల ముందుంచడమే సోషల్ ఆడిట్ ప్రధాన ఉద్దేశ్యం."జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - పనుల వివరాలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పలు పనులు చేపడతారు.

ఉపాధి హామీ పథకంలో ప్రధానంగా చేపట్టే పనులు:

చెరువులు, కుంటలు, కాలువల పూడికతీత పనులు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామీణ రహదారులు, మట్టి రోడ్ల అభివృద్ధి మొక్కల పెంపకం, హరితహారం పనులు భూసార అభివృద్ధి, వ్యవసాయ భూముల్లో అభివృద్ధి పనులు చెక్ డ్యామ్‌లు, నీటి నిల్వల అభివృద్ధి, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులు ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు గ్రామాలలో చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం వివిధ గ్రామాలలో క్షుప్తంగా పరిశీలన చేసి గ్రామాల లో గ్రామసభల్లో చదివి వినిపించారు. అనంతరం ఈ రిపోర్టును మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారుల ముందు చదివి వినిపించారు. అధికారులు గ్రామాలలో జరిగిన చిన్న చిన్న అవకతవకలు, పొరపాటులపై తగు జాగ్రత్తలతో పనులు చేపట్టాలని ఎలాంటి అవినీతికి అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి సిబ్బందికి ఇలాంటి తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం సజావుగా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ ధనుంజయ్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, కంప్యూటర్ ఆపరేటర్లు, సామాజిక తనిఖీ ఎస్టియం అంజా గౌడ్, ఎస్ఆర్పి బాలు నాయక్, డి ఆర్పీలు, మరియు మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 24(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ వార్డులలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుపోయి కొండారెడ్డి పల్లి చెరువులో శుక్రవారం నిమజ్జనం చేశారు.తెల్లవారుజాము నుండి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలతో ఊరేగింపుగా తీసుకుపోయారు. ఇందులో భాగంగా గొడుగుగేరి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి ఆలయ కమిటీ సభ్యులు కూర్మావతారంలో ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

ఏడు షాపులకు 56 దరఖాస్తులు

డిప్ పద్ధతిలో ఏడుగురి ఎంపిక

నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నల్లవెల్లి రోడ్డులో ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో షాపుల నిర్వహణకు డిప్ పద్ధతిలో వినియోగదారులను ఎంపిక చేశారు.మొత్తం ఏడు షాపులకు 56 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో డిప్ నిర్వహించి ఏడుగురు దరఖాస్తుదారులను ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ఒక్కో షాపును కేటాయించారు.కేటాయించిన షాపులను ఎంపికైన వారే స్వయంగా నిర్వహించాలని, ఇతరులకు అద్దెకు ఇస్తే లీజు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. షాపులు దక్కని వారికి వారు సమర్పించిన డీడీలను తిరిగి అందజేశారు.

షాపుల కేటాయింపు కాలపరిమితి మూడేళ్లుగా నిర్ణయించారు. ఒక్కో షాపుకు నెలకు రూ.6 వేల అద్దెగా నిర్ణయించగా, ప్రతి ఏడాది 10 శాతం చొప్పున అద్దె పెంచనున్నారు. ఒక్కో షాపుకు రూ.50 వేల చొప్పున అడ్వాన్స్ తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్రకుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, దరఖాస్తుదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల రక్షణ, సంరక్షణ మన అందరి బాధ్యత

అక్టర్ పేట - భూంపల్లి, సెప్టెంబర్ 25, వుదయం:

అక్టర్ పేటభూంపల్లి మండలం రుద్రారం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ(విసిపిసి) ని ఏర్పాటు చేసి, బాలల హక్కులు, బాలల రక్షణ, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ అధికారి నర్సింలు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో విసిపిసి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామాల్లో బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను అరికట్టేందుకు కమిటీ సభ్యులు, ప్రజలు మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిల్లలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ సంక్షేమ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు ఏదైనా ప్రమాదం, వేధింపులు, బాల్య వివాహం, బాల కార్మికత్వం, నిర్లక్ష్యం లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే పోషణ్ అభియాన్ లో భాగంగా పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నవజాత శిశు సంరక్షణ, బాలల సంరక్షణ, శిశువు జీవితంలోని మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, ఈ కాలంలో తల్లి, శిశువుకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అందించాలని సూచించారు. మొదటి 1000 రోజుల్లో తల్లి మరియు శిశువుకు అందించే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ పిల్లల భవిష్యత్ ఎదుగుదలకు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్, సెక్టార్ సూపర్ వైజర్ ఆర్. విజయలక్ష్మి, సర్పంచ్ చంద్రకళ అంగన్వాడీ టీచర్లు సురేఖ, పద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

దాసుపల్లిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

తెలకపల్లి, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని దాసుపల్లిలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తమ ప్రభుత్వం ఆపిందని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దీనిని అధిగమించేందుకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులు, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, తహసీల్దార్ విజయకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, డైరెక్టర్ రాజమహేందర్ రెడ్డి, సర్పంచులు జిల్లెల శ్రీదేవి, యాదవరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, పులిపాటి శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ నరేంద్రగౌడ్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, వెంకటయ్యగౌడ్, జక్క రాజ్ కుమార్ రెడ్డి, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామ ఏర్పాటుకు కృషి చేయాలి

సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 25, వుదయం:

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ గ్రామ ఏర్పాటుకు కృషి చేయాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతా హి సేవ డ్రైడే డ్రై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో డ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల నుండి కాపాడుకునేందుకు దోమల పెరుగుదలను నియంత్రించి పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటడమే కాకుండా ప్రతి ఒక్కరూ వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకొని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఆశా కార్యకర్తలు, గుర్రాల అనిత, ఇరుకోటి విజయ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల దుస్థితిపై వుదయం ఎఫెక్ట్

కదిలిన అధికార యంత్రాంగం
కేసీఆర్ నగర్ పార్కులపై అధికారుల దృష్టి

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 25)

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్ 2 2బీహెచ్‌కే కాలనీలో పార్కుల దుస్థితిపై 'వుదయం' పత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. పార్కుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, నిర్వహణలోపాలు, పచ్చదనం తగ్గిపోవడం వంటి సమస్యలను 'వుదయం' తన కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. వార్త ప్రచురితమైన అనంతరం మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పార్కులను పరిశీలించారు. కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పార్కుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను చేపట్టారు.పార్కు పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు అవసరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించి పార్కులను సుందరంగా తీర్చిదిద్దుతామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిన 'వుదయం' కథనంపై స్థానికులు హర్షం

టియుడబ్ల్యూజె మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తాండూరు, సెప్టెంబర్ 25
వుదయం ప్రతినిధి:-

ఈ నెల 27న వికారాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ H 143) వికారాబాద్ జిల్లా మహాసభ గోడ పత్రికను (పోస్టర్‌ను) తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు.

శుక్రవారం తాండూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు చెందిన యూనియన్ నాయకులు, జర్నలిస్టులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డితో కలసి మహాసభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో పత్రికారంగం వహిస్తున్న పాత్ర కీలకమైనదని, జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని తెలిపారు. సెప్టెంబర్ 27, 2026 ఆదివారం ఉదయం 11:00 గంటలకు వికారాబాద్ ధన్నారం రోడ్డులోని 'శివకేశవ బ్యాయాంకెట్ హాల్' వేదికగా జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టు ప్రతినిధులు, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్‌రెడ్డి, మల్లేశం ఉప్పరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు

- ఘనంగా స్వామివారి ఊరేగింపు
- వైభవంగా మహంకాళి ఉత్సవాలు
- అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

అక్బర్ పేట భూంపల్లి సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు శుక్రవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.పండుగను పురస్కరించుకొని రెడ్డి సంఘం మహంకాళి అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మనోహర శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక హోమం, అభిషేకాలు, అర్చనలు జరిపించారు.అలాగే రెడ్డి యువజన సంఘం సభ్యులు యువకులు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా అత్యంత వైభవంగా ఊరేగించారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ సహాయంతో స్వామివారి పల్లకిని ఉంచి మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ఆడపడుచులు ప్రతి ఇంటి ముందర స్వామివారికి రంగవల్లులు వేసి,హారతులు పడుతూ,కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.ఈ ఆధ్యాత్మిక క్రతువులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామానికి చెందిన మహిళలు సాంప్రదాయ దుస్తులలో నిష్టతో తయారు చేసిన బోనాలను తలపైకెత్తుకుని భక్తిశ్రద్ధలతో ఆలయానికి తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పాడిపంటలతో వర్ధిల్లాలని,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు .ఈ వేడుకల్లో రెడ్డి సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు,యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక కోలాహలం సంతరించుకుంది.

రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం.. జిల్లాలో 72 శాతం నోటీసుల పంపిణీ

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- వికారాబాద్ జిల్లా లో 72 శాతం నోటీసుల పంపిణీ పూర్తి..
- మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయాలి
- తాండూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి సుదర్శన్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 25 వుదయం (ప్రతినిధి)-:

అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పలు పోలింగ్ కేంద్రాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న విధులు, ఓటరు నమోదు ప్రక్రియ, నోటీసుల పంపిణీ, ధ్రువీకరణ పత్రాల స్వీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు.

బీఎల్‌వోల పనితీరుపై ఆరా...

తాండూరు పట్టణంలోని పాతమున్సిపాలిటీ, ఎంపీటీ హాల్, గౌతాపూర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సీఈవో సందర్శించారు. ఆయా కేంద్రాల్లో బీఎల్‌వోలు చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న వివరాల ప్రకారం అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం.. జిల్లాలో 72 శాతం నోటీసుల పంపిణీ

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లకు సంబంధించి సుమారు 60 శాతం నోటీసుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో మాత్రం 72 శాతం నోటీసుల పంపిణీ పూర్తయినట్లు వెల్లడించారు. మిగిలిన నోటీసుల పంపిణీతో పాటు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు.

ఆన్‌లైన్‌లోనూ ఓటరు నమోదు అవకాశం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఈవో తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, అలాగే సంబంధిత ప్రాంతాల్లోని బీఎల్‌వోల సహకారంతో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.

అధికారులతో సమీక్ష సమావేశం

పోలింగ్ కేంద్రాల పరిశీలనకు ముందుగా తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్, ఆర్డీఓ అనిత, తహసీల్దార్ తారా సింగ్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

వైద్య సీటు సాధించిన విద్యార్థిని సరితకు లక్ష రూపాయల ఆర్థిక సాయం

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
వెల్దండ సెప్టెంబర్ 25 (వుదయం)

మండల కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థిని గుద్దేటి సరిత. పేదరికాన్ని ఎదుర్కొంటూ, ఎన్నో కష్టాలను అధిగమించి పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించారు.చిన్నతనంలోనే తండ్రిని(శేఖర్) కోల్పోయిన సరితకు ఆమె తల్లి అలివేలు దినసరి కూలీగా పనిచేస్తూ చదువుకు అండగా నిలుస్తున్నారు. వైద్య విద్యలో సీటు సాధించినప్పటికీ. ఫీజులు, వసతి, పుస్తకాలు, ఇతర విద్యా ఖర్చులను భరించడం సరిత కుటుంబానికి భారంగా మారింది.ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన వైద్య విద్యకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే పరిస్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థిని సరిత పరిస్థితి తెలుసుకున్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & TASK-C.O.O శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు స్పందించారు. సరిత వైద్య విద్యను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు అడ్డుకోకూడదనే ఉద్దేశంతో రూ.1,00,000/ ఆర్థిక సహాయాన్ని చెక్ రూపకంగా అందించారు.ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ లు రామచంద్రయ్య, పంతుల నాయక్, శ్రీరాములు, నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు పోలే వెంకటేశ్, కృష్ణ,అల్లాజీ,రామాంజనేయులు, శ్రీను నాయక్,చంద్ర శేఖర్,కొండల్ యాదవ్, రమేష్ యాదవ్,రాహుల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సురక్షా కా తిరంగ్ కార్యక్రమం
చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ అవగాహన
చిన్నంబావి మండలం 25
వుదయం రిపోర్టర్

తెలియని లింకులు క్లిక్ చేయొద్దు.. ఓటీపీ, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దుచిన్నంబావి మండల కేంద్రంలోని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ సూచించారు. చిన్నంబావి మండల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'సురక్షా కా తిరంగ్' సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసపూరిత పద్ధతులను అనుసరిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే వాటి బారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు.

"అప్రమత్తతే సైబర్ నేరాలకు తొలి రక్షణ"

"తెలియని వ్యక్తులు పంపే లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. అత్యాశకు గురిచేసే ఆఫర్లు, బహుమతులు, ఉద్యోగాల పేరుతో వచ్చే మోసపూరిత సందేశాలను నమ్మవద్దు." అని ఎస్ఐ రామన్ గౌడు ప్రజల ఉద్దేశించి సందర్భంగా మాట్లాడారు.ఎస్సై రామన్‌గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులు, పోలీసులు, వివిధ సంస్థల ప్రతినిధుల పేర్లతో ఫోన్ చేసి ప్రజలను నమ్మించి డబ్బులు దోచుకునే అవకాశం ఉందని తెలిపారు. ఓటీపీ చెప్పడం, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయడం, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం వంటి చర్యల కు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని అధికంగా పంచుకోకుండా, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, వేగంగా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల అప్రమత్తత కూడా కీలకమని ఎస్సై రామన్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా నియమాలను పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల పోలీస్ అధికారులు వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ

ఉచిత ఆరోగ్య శిబిరాల్లో వైద్య పరీక్షలు
అవసరమైన మందుల ఉచిత పంపిణీ
గద్వాల, సెప్టెంబర్ 25
(వుదయం కరస్పాండెంట్)

వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని జిల్లా సంక్షేమ అధికారి సునంద తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026 సందర్భంగా నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు, శాఖ ఉన్నతాధికారుల సూచనలతో నిర్వహించిన ఈ శిబిరాల్లో వయోవృద్ధులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ముఖ్యంగా కంటి పరీక్షలు, ఎముకలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేపట్టి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి సహకారంతో వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. వయోవృద్ధుల ఆరోగ్య వివరాలను వైద్యులకు తెలియజేస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా డే కేర్ సెంటర్ నిర్వాహకులు మహేష్‌నాయుడు,సిబ్బంది సహకరించారని పేర్కొన్నారు.వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారికి అవసరమైన సేవలను అందించేందుకు వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, డే కేర్ సెంటర్ నిర్వాహకులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

గ్రామ వనరులను గుర్తించి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

మ్యాపుల ద్వారా గ్రామ వనరులపై అవగాహన – నీటి సంరక్షణకు ప్రాధాన్యత
చెక్‌డ్యామ్‌లు, ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణంపై శిక్షణ
గద్వాల, సెప్టెంబర్ 25
(వుదయం కరస్పాండెంట్)

గ్రామాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులను సమగ్రంగా గుర్తించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో గద్వాల నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామ వనరుల గుర్తింపు, వాటి వివరాల మ్యాపింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు తదితర అంశాలపై శిక్షకులు అవగాహన కల్పించారు.చెక్‌డ్యామ్‌లు, ఫామ్‌పాండ్లు,ఇంకుడు గుంతలు వంటి నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి, భూగర్భ జలాలను పెంపొందించే విధానాలను మ్యాపుల సహాయంతో వివరించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని సహజ వనరులు, ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులను సమగ్రంగా గుర్తించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి వనరులను సంరక్షించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే విధంగా రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు.వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక ద్వారా గ్రామాల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకుంటూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, డీపీఓ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

అచ్చంపేట, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

పాఠశాల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, రాత నైపుణ్యాలను పెంపొందించేందుకు మాన్వేరా అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, హ్యాండ్ రైటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. Active Recall, Spaced Repetition, Forgetting Curve, Error Checking వంటి ముఖ్యమైన స్టడీ స్కిల్స్ పై వివరించారు. చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవడం, సరైన సమయంలో పునశ్చరణ చేయడం, తప్పులను గుర్తించి సరిదిద్దుకోవడం వంటి అంశాలను తెలిపారు. శ్రీ చక్రం ద్వారా ఏకాగ్రత సాధన, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం వంటి అంశాలపై సూచనలు అందించారు. పబ్లిక్ పరీక్షల్లో మంచి హ్యాండ్ రైటింగ్ ప్రాధాన్యత, అక్షరాల స్పష్టత, జవాబులను చక్కగా ప్రజెంట్ చేయడం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 25 (వుదయం బ్యూరో):

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారించాలని, రీ సర్వే, భూ భారతి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో భూముల రీ సర్వే, భూ భారతి, రెవెన్యూ అంశాలపై అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్ బి.చెన్నయ్యలతో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ భూ రికార్డుల్లో పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందేలా రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న భూ సంబంధిత దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులు వేగవంతం చేయాలని, సర్వే పూర్తయిన తర్వాత బౌండరీల వారీగా మ్యాపులు రూపొందించాలని ఆదేశించారు .ఈ సమావేశంలో డీఆర్వో పాండు, డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి నుంచే కృషి చేయాలి

ప్రతి వివాహాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలి
బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్మానించాలి
గద్వాల, సెప్టెంబర్ 25 (వుదయం కరస్పాండెంట్)

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థాయి నుంచే సమన్వయంతో కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద అధికారులకు సూచించారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం-2006, వివాహాల తప్పనిసరి నమోదు చట్టం, బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమం కింద రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ద్వారా బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు మెరుగైన భవిష్యత్తును కల్పించవచ్చన్నారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ద్వారా బాల్య వివాహాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి, వివాహం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాల్లో జరిగే ప్రతి వివాహాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆమె సూచించారు. వివాహాల నమోదు ద్వారా బాల్య వివాహాలను గుర్తించి, వాటిని నివారించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి, గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్మానించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన వివరాలను బాల్య వివాహ రహిత భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. అక్టోబర్ 2 నాటికి అన్ని గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించేలా బాల్య వివాహ నిరోధక అధికారులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ ముషాహిదా బేగం, డీపీఓ శ్రీకాంత్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరసింహ, సర్పంచులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

- 12వ రోజు కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 25, వుదయం:

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు, కోరిన కోర్కెలు తీర్చే సిద్ధి వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు దుబ్బాక పట్టణంలో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రతిష్టించిన శ్రీ సిద్ధి వినాయక స్వామి మండపంలో 12వ రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి అథర్వశీర్ష పారాయణం, సహస్రనామార్చన, లడ్డూ పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. సాయంత్రం వేళ చికోడ్, పద్మనాభునిపల్లి గ్రామాలకు చెందిన భజన సంఘం సభ్యులు తమ భక్తి గీతాలతో ఆ ప్రాంగణాన్ని మార్మోగించారు. "జై గణేష్ జై జై గణేష్" నామస్మరణతో, డోలు, తాళాల చప్పుళ్లతో భక్తి పారవశ్యం నెలకొంది. భక్తులు భజన కార్యక్రమంలో లీనమై పారవశ్యంతో నృత్యాలు చేశారు. అనంతరం స్వామివారికి మహా హారతి, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడిని భక్తితో పూజిస్తే సకల విఘ్నాలు తొలగి, సిరిసంపదలు కలుగుతాయని, విద్యా, ఉద్యోగ, వ్యాపారాల్లో విజయం చేకూరుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఫౌండేషన్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

రామాయంపేటలో సామూహిక వందేమాతరం గీతాలాపన

- 150 ఏళ్ల వందేమాతరం గీతానికి ఘన నివాళి

రామాయంపేట, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి రాజాగౌడ్):

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో రామాయంపేటలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ అశోక్ సింఘాల్ శిశు మందిర్‌తో పాటు వివిధ పాఠశాలల్లో ఉదయం 11 గంటలకు విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,పాఠశాలల యాజమాన్యాలు దేశభక్తి భావంతో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు .ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలలకు చెందిన సుమారు 3 వేల మంది విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాఠశాలల యాజమాన్యాలు,పోషకులు పాల్గొన్నారు.వందేమాతరం గీతం దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, 150 ఏళ్ల చారిత్రక సందర్భంలో విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు సామూహిక గీతాలాపన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పడకంటి సంగమేశ్వర్,కార్యదర్శి ఏలూరి పాండురినాథ్, వీహెచ్‌పీ అధ్యక్షులు పబ్బ సత్యం,ఎన్జెట్టి ర

వర్షా న్నిసైతం లెక్కచేయని చర్ల మహిళా సర్పంచ్

కచ్చా కాల్వల పనులు వేగవంతం చర్ల.

సెప్టెంబర్ 25: (వుదయం ప్రతినిధి)

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా చర్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మహిళా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ప్రత్యేక చొరవ చూపుతున్నారు. విజయకాలనీ, బంక్ ఏరియా, రాహుల్ విజ్ఞాన్ ఏరియాల్లో సరైన కాల్వలు లేక వర్షపు నీరు రోడ్లపైకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించారు.గురువారం రాత్రి నుంచే జేసీబీ సహాయంతో కచ్చా కాల్వల పనులను ప్రారంభించి, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో పనులు కొనసాగించారు. శుక్రవారం ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ పనులు ఆగకుండా దగ్గరుండి పర్యవేక్షిస్తూ వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ఎంపీఓ శ్రీనివాసచారి, ఈఓ రాంబాబు, వార్డు సభ్యులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు.పందుల సంచారంతో వ్యాధుల ముప్పుఇదిలా ఉండగా చర్లలో విచ్చలవిడిగా పందుల సంచారం పెరగడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాలు, రోడ్లు, డ్రైనేజీల వద్ద పందులు తిరుగుతుండటం చెత్తాచెదారం పేరుకుపోవడం, పందుల సంచారం కలిసి అపరిశుభ్రతకు దారితీసి అంటువ్యాధులు, జ్వరాలు, విరేచనాలు, ఆహారనీటి కాలుష్య సంబంధిత వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పందులు అకస్మాత్తుగా రోడ్లపైకి రావడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.పందుల యజమానులకు అధికారులు పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ వాటిని జనావాసాల్లో వదిలేయడం ఆపడం లేదని ప్రజలు వాపోతున్నారు. పందుల యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జనావాసాల్లో పందులను వదలకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని చర్ల ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పందుల సంచారాన్ని నియంత్రిస్తే వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంతో పాటు ప్రజలకు ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.

డిప్యూటేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్న ఐటీడీఏ అధికారులు

భద్రాచలం, వుదయం ప్రతినిధి:

భద్రాచలం ఎస్టీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల పట్ల వార్డెన్ అసభ్యకరంగా, అభ్యంతరకరమైన పదజాలంతో మాట్లాడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఐటీడీఏ అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని PDSU భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం జరిగినట్లు పేర్కొంటున్న ఈ ఘటనపై విద్యార్థినులు స్వయంగా తమకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారని, తమ సమస్యలను రాతపూర్వకంగా కూడా అధికారులకు అందజేశారని ఆయన తెలిపారు. విద్యార్థినులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత కూడా సంబంధిత డీడీ, పీఓ స్థాయి అధికారులు తగిన విధంగా స్పందించకపోవడం బాధాకరమని శివ ప్రశాంత్ అన్నారు.హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు భద్రతతో పాటు గౌరవప్రదమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,విద్యార్థినులు తమకు ఎదురైన సమస్యలను ధైర్యంగా అధికారులకు తెలియజేసినప్పుడు వాటిపై వెంటనే స్పందించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే విద్యార్థినుల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో సంబంధిత వార్డెన్‌కు కేవలం డిప్యూటేషన్ ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించినట్లు భావించడం సరికాదని ఆయన విమర్శించారు. విద్యార్థినుల ఆరోపణలు, ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థినులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో విద్యార్థినులు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఉండాలని, ఫిర్యాదు చేసిన విద్యార్థినులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డెన్‌పై విద్యార్థినులు చేసిన ఫిర్యాదులను అధికారులు తేలికగా తీసుకోకుండా తీవ్రంగా పరిగణించాలని, అవసరమైన అధికారిక విచారణ చేపట్టి ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించాలని శివ ప్రశాంత్ అన్నారు. విచారణ సందర్భంగా విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించి, సంబంధిత సిబ్బంది వాంగ్మూలాలను నమోదు చేసి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని, హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థినులతో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. హాస్టల్ అనేది విద్యార్థినులు చదువుతో పాటు తమ భవిష్యత్తును నిర్మించుకునే ప్రదేశమని,అక్కడ వారికి భద్రతతో కూడిన అనుకూల వాతావరణం ఉండటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థినుల సమస్యలు వెలుగులోకి వచ్చినప్పుడు వాటిని పరిష్కరించకుండా కేవలం సిబ్బందిని ఒకచోటు నుంచి మరోచోటుకు డిప్యూటేషన్‌పై పంపించడం వల్ల అసలు సమస్య పరిష్కారం కాదని శివ ప్రశాంత్ అన్నారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని, విచారణలో ఆరోపణలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో విద్యార్థినులపై ఎలాంటి ప్రతీకార చర్యలు, ఒత్తిళ్లు లేదా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కోరారు. హాస్టల్‌లో విద్యార్థినుల సమస్యలను తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా అధికారుల తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థినుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, దానిపై తీసుకున్న చర్యలను కూడా స్పష్టంగా నమోదు చేసే విధానం ఉండాలని ఆయన అన్నారు.అధికారులు విద్యార్థినుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, అందువల్ల ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి, విద్యార్థినులకు న్యాయం జరిగేలా చూడాలని PDSU డిమాండ్ చేస్తుందని తెలిపారు. వార్డెన్‌పై వచ్చిన ఫిర్యాదులపై విచారణ పూర్తయ్యే వరకు విద్యార్థినుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ స్పందన లేకపోవడం సరికాదని,అధికారులు బాధ్యతగా వ్యవహరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. వెంటనే వార్డెన్‌పై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని, విద్యార్థినుల ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించాలని, విచారణలో బాధ్యత వహించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని శివ ప్రశాంత్ డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థినుల భద్రత, హక్కులు, గౌరవం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని PDSU భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ కోరారు.

రాణి రుద్రమదేవి ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన

* సామాజిక న్యాయవేదిక నాయకుడు అచ్చ వినోద్ కుమార్‌కు ఘన సన్మానం

వరంగల్ సిటీ,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టుకు కాకతీయ వీరనారి 'రాణి రుద్రమదేవి' పేరును ప్రతిపాదించడం వరంగల్ జిల్లా ప్రజల, కాకతీయ సామ్రాజ్య ప్రేమికుల ఘన విజయమని సామాజిక న్యాయవేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు అచ్చ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుకు రుద్రమదేవి పేరును నామకరణం చేయాలని కోరుతూ సామాజిక న్యాయ వేదిక తరఫున పత్రికల ద్వారా, సోషల్ మీడియా వేదికగా, అలాగే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాల ద్వారా వినోద్ కుమార్ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతులపై సానుకూలంగా స్పందించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాణి రుద్రమదేవి పేరును సూచించడం పట్ల జిల్లాలోని అన్నికుల సంఘాలు, ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా సామాజిక న్యాయవేదిక ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక చాణక్య విద్యానికేతన్‌లో అచ్చ వినోద్ కుమార్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన అచ్చ వినోద్ కుమార్.. తెలంగాణ చారిత్రక వారసత్వాన్ని, కాకతీయుల వైభవాన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం దిశగా అడుగులు వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎషబోయిన సాంబయ్య, రాష్ట్ర సలహాదారుడు కొమ్మినేని భూపాలరావు, జిల్లా ట్రెజరర్ సుధీర్, నాయకులు ప్రవీణ్,రహమత్,శ్వేత,అన్వర్జుఃఇర్ఫాన్, సుప్రియ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

కళాశాల తరలింపు వద్దు.. పరిరక్షణే ముద్దు

* డిగ్రీ కళాశాల తరలింపును అడ్డుకుంటాం

* మంథని డిగ్రీ పూర్వ విద్యార్థి యువత సంఘం అధ్యక్షుడు కొండెల మారుతి

మంథని,

సెప్టెంబర్ 25 వుదయం ప్రతినిధి

మంథని డిగ్రీ కళాశాలను తరలించడం విద్యాభివృద్ధిలో తిరోగమన చర్యగా, చారిత్రక తప్పిదంగా మంథని డిగ్రీ పూర్వ విద్యార్థి యువత సంఘం అధ్యక్షుడు కొండెల మారుతి పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూసుమారు 46 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కళాశాలను తరలించడంపై విద్యాభిమానులు, పూర్వ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.1981 నవంబర్ 16న ప్రారంభమైన కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థులు, సిబ్బంది గతంలో అనేక సమస్యలను ఎదుర్కొన్నారని చెప్పారు. తొలినాళ్లలో జూనియర్ కళాశాల ప్రాంగణంలో తరగతులు నిర్వహించడంతో గదుల కొరతతో పాటు పలు ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. 1983లో వచ్చిన భారీ వరదల సమయంలో కళాశాల పరిస్థితిని అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వరద బాధితుల కోసం నిర్మించిన గదులను కళాశాల అవసరాలకు వినియోగించుకునే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.అనంతరం మంథని-మల్లెపల్లి శివారులో సొంత భూమిలో సొంత భవనంతో కళాశాల కొనసాగుతోందని, న్యాక్ బృందం కళాశాల పనితీరును పరిశీలించి 'బి' గ్రేడ్‌గా గుర్తించిందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కూడా సిఫార్సులు జరిగినట్లు చెప్పారు.33 ఏళ్లకు పైగా సొంత ప్రాంగణంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలను ఇప్పుడు తరలించాల్సిన అవసరం ఏమిటని విద్యాభిమానులు ప్రశ్నిస్తున్నారని మారుతి తెలిపారు. కళాశాల తరలింపుతో ప్రస్తుత క్యాంపస్ నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గతంలో కళాశాలను సందర్శించిన సందర్భంగా, ప్రభుత్వం ఏర్పడితే ఇక్కడ డిగ్రీ కళాశాలతో పాటు పీజీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఉద్యమ ఫలితంగానే కళాశాల ఏర్పాటు 1979లో విద్యార్థులు, యువత చేపట్టిన సుమారు 2 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే మంథనిలో డిగ్రీ కళాశాల ఏర్పాటైందని మారుతి తెలిపారు. 100 రోజుల నిరాహార దీక్షలు, నిరసన ప్రదర్శనలు, తరగతుల బహిష్కరణ వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ప్రజల చిరకాల వాంఛగా ఏర్పాటైన కళాశాలను తరలించడం వల్ల విద్యార్థులు, విద్యాభిమానులకు నష్టం జరుగుతుందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా సంరక్షణ మండలిడిగ్రీ కళాశాల పరిరక్షణ కోసం త్వరలో 'డిగ్రీ కళాశాల సంరక్షణ మండలి' ఏర్పాటు చేస్తామని మారుతి తెలిపారు. విద్యాభిమానులు,పూర్వ విద్యార్థులు,అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేసి మండలి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. రాజకీయాలకు తావులేని విధి విధానాలతో మండలి పనిచేస్తుందని స్పష్టం చేశారు. కళాశాల ఏర్పాటుకు గతంలో జరిగిన పోరాట స్ఫూర్తితోనే భవిష్యత్‌లోనూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే ఉధృతంగా, అవిశ్రాంతంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని కొండెల మారుతి తెలిపారు.

హెచ్ఐవీపై అవగాహన పెంపొందించుకోవాలి

* లక్కారం పాఠశాలలో ప్రత్యేక సదస్సు....

ముత్తారం,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉంటే వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.డాక్టర్ అమరేందర్‌రావు ఆదేశాల మేరకు ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇన్‌చార్జి బొల్లం దీప్తి హెచ్ఐవీ వ్యాప్తి చెందే మార్గాలు,నివారణ చర్యలపై వివరించారు. బాధితులతో కలిసి ఉండడం,కరచాలనం చేయడం,ఒకే పాత్రలో భోజనం చేయడం వల్ల వ్యాధి సోకదని స్పష్టం చేశారు.హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత,ఆశా కార్యకర్త కల్పన,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ అకాల మృతి

వరంగల్ టౌన్,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

అనారోగ్యంతో కన్నుమూసిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, వివిధ విలేకరుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ మాట్లాడుతూ..భాస్కర్ మృతి జర్నలిస్ట్ రంగానికి తీరని లోటని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.భాస్కర్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరఫున రూ. 25,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అంతకుముందు ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా క్లబ్ నుంచి రూ. 20,000 అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో TUWJ(H)143 జిల్లా అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్, TUWJIJU జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యులు ఎండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్‌లతో పాటు సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాస్, అడుప మహేష్, జన్ను స్వామి, కందుల శ్రీధర్, పెరుమాండ్ల మధు, బండి రవి తదితరులు పాల్గొని అశ్రునయనాల మధ్య నివాళులర్పించారు.

ఎస్సీ కాలనీలో హెల్త్ క్యాంప్

నర్సింహులపేట

సెప్టెంబర్ 25 వుదయం ప్రతినిధి.

శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో హెల్త్ క్యాంపు నిర్వహించి మలేరియా,డెంగ్యూ టెస్టులు చేశారు అందరికీ నార్మల్ ఫీవరే టెస్టులలో నెగిటివ్ వచ్చింది. జ్వరము,దగ్గు,జలుబు వంటి నొప్పులు కు మందులు పంపిణీ చేశారు. బీపీ,షుగర్ టెస్టులు నిర్వహించారు. కాలనీలో పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య, కార్యదర్శి అశోక్, ఎమ్మెల్ హెచ్ పి అన్వేష్, ఏఎన్ఎం ప్రసన్నకుమారి, కృష్ణవేణి,ఆశాలు వెంకటలక్ష్మి, జ్యోతి,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన: పకడ్బందీ ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలి

అధికారులతో సమీక్ష, మున్సిపల్ ఆఫీస్, ప్రెస్టన్ గ్రౌండ్‌ల పరిశీలన

జనగామ,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 26న జనగామ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌లతో కలిసి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, ప్రెస్టన్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యటనలో భాగంగా మంత్రి 16 చెత్త సేకరణ ఆటోలను ప్రారంభిస్తారని, మున్సిపల్ డంపింగ్ యార్డ్ షెడ్, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ), తహసీల్దార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. అలాగే 174 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గృహ ప్రవేశం, 500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీతో పాటు ప్రెస్టన్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు.సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 12 మండలాల వారీగా ప్రత్యేక గ్యాలరీలు, సీటింగ్, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విరామం లేని విద్యుత్, వైద్య సదుపాయాలు, అంబులెన్స్, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రోటోకాల్ పాటిస్తూ సమయం లోపల పనులు పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓలకు స్పష్టం చేశారు.డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ..వేర్వేరు పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ డైవర్షన్లు, ఎంట్రీఎగ్జిట్ మార్గాల వద్ద బలగాల మోహరింపుతో కట్టుదిట్ట మైన భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ గోపీరాం, ఏసీపీ భీమ్ శర్మ, మున్సిపల్ కమిషనర్ రాజ శేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులకు నాణ్యమైన వైద్యమందించాలి

* వృద్ధాశ్రమాల్లో వైద్య శిబిరాలను పరిశీలించిన డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ సిటీ,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ వృద్ధాశ్రమాల్లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పెద్దమ్మగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 'స్వయం కృషి మహిళా సొసైటీ' వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ అప్పయ్య సందర్శించి పర్యవేక్షించారు. అలాగే 'సహృదయ వృద్ధాశ్రమం'లో నిర్వహిస్తున్న శిబిరాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అందిస్తున్న వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ తీరును డీఎంహెచ్ఓ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు సాధారణ అనారోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన వారికి నిరంతరం తదుపరి వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, వైద్యులు డాక్టర్ విజయరెడ్డి, డాక్టర్ సృజన, హెచ్ఈఓ సాయిని వెంకటేశ్వర్లు, ప్రతాపగిరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు హరిప్రసాద్, మధు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆశ్రమం నిర్వాహకురాలు శుభశ్రీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలి!

* జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

* పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో యోగ కార్యక్రమం

హనుమకొండ టౌన్,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

ఆరోగ్య ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్, టూరిజం నోడల్ అధికారి ఎన్. రవి అన్నారు. శుక్రవారం రోజున జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరై వివిధ విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని,అదేవిధంగా ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి లేకుండా ఉండేందుకు యోగ దోహదపడుతుందన్నారు.యోగ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆయుష్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, యోగ సాధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ జయంతి వేడుకలు ఘనం

పెద్దపల్లి,

సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు,కార్యకర్తలు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ పెండ్ర రాకేష్ మండల అధ్యక్షుడు వెల్పుల రమేష్ మాట్లాడుతూ సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే అంత్యోదయ భావన, దేశం, సమాజం, వ్యక్తి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు.దేశ సేవ, ప్రజా సేవ, నిస్వార్థ రాజకీయాల పట్ల పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గాన్ని ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.“దేశమే ముందు - ప్రజాసేవే లక్ష్యం” అనే స్ఫూర్తితో ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు ఎర్రోళ్ల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్,బోలేవేన సురేందర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్ ముంజ రాజేంద్రప్రసాద్ కోశాధికారి గదాసి సతీష్ కార్యదర్శి పోగుల రాజు బొడ్డుపల్లి సంపత్ షిండే శివసాయి కుక్క అంజి ప్రశాంత్ ఆకాష్

తుఫాను బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే జారె

దమ్మపేట సెప్టెంబర్ 25, (వుదయం ప్రతినిధి):

నిన్నటి వరకు కురిసిన భారీ తుఫాను వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పంట పొలాలను శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీలో పర్యటించి పరిశీలించారు ఈ పర్యటనలో భాగంగా సుడిగాలి తీవ్రతకు నేలకొరిగిన ఆయిల్ ఫామ్ జీడిమామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల రైతాంగానికి జరిగిన నష్టం అత్యంత విచారకరమన్నారు రైతులు అధైర్యపడొద్దని పంట నష్టానికి సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి సమర్పించి బాధితులందరికీ ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే దెబ్బతిన్న రహదారులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంకా జానకీ రామ్, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి నిర్వహణ

సత్తుపల్లి
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

వేంసూరు మండలం మర్లపాడు గ్రామ పోలింగ్ బూత్ 272,273,274 లలో భారతీయ జనతాపార్టీ మూల సిద్ధాంత కర్త, ఏకాత్మ మానవతా సిద్ధాంత రూపకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు, జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పర్సా రాంబాబు, మండల యువమోర్చా అధ్యక్షులు దూపాటి వంశీ, లచ్చిరాజు, వెంకటేశ్వరరావు, నరసింహారావు, ముల్లంగి నాగరాజు, వెంకన్నబాబు, వెంకటరాజు, దేవరపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దీనదయాళ్ జయంతి: బిజెపి వేడుకలు

మధిర,
సెప్టెంబర్,25, వుదయం, ప్రతినిధి:

మధిరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏకాత్మ మానవతావాద సిద్ధాంత ప్రదాత,మహోన్నత జాతీయవాది,భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమమే దేశ అభివృద్ధికి కొలమానంగా భావించిన దీనదయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలను స్మరించుకుంటూ, అంత్యోదయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, జాతీయత, మానవీయ విలువల ఆధారంగా దేశ నిర్మాణానికి ఆయన అందించిన ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం మధిర పట్టణంలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శించి, చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో బొమ్మలు గీయించి, వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న బహుమతులు అందజేశారు. మధిర పట్టణ అధ్యక్షుడు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మర్సకట్ల స్వర్ణాకర్, బీజేపీ జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, సీనియర్ జిల్లా నాయకులు చిలువేరు సాంబశివ రావు,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భవాని, జిల్లా కార్యదర్శి దోర్నాల రవీంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, మహిళా నాయకురాలు ఆలేటి మేరి తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాస ఉత్సవాలు

సత్తుపల్లి
సెప్టెంబర్ 25 (వు దయం ప్రతినిధి)

వేంసూర్ మండల పరిధిలోని జయలక్ష్మిపురం,కేజీ మల్లెల అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మిపురం సర్పంచ్ గడిపర్తి శ్రీనివాస్ రావు ఉప సర్పంచ్ నకరికంటూ జయరాజు మరియు వార్డు మెంబర్లు నల్లగట్ల ప్రమీల వేల్పుల భూలక్ష్మి మార్కెట్ యార్డ్ నెంబరు వేముల చిట్టమ్మ హాజరై నారు పోషకాహారం యొక్క ఆవశ్యకత ను గురించి వివరించారు. అదేవిధంగా ఐదుగురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మరియు అదే విధంగా కేజీ మల్లెల సర్పంచ్ కారుమంచి రజిని ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం స్కూల్ టీచర్స్ త్రివేణి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్స్ కే త్రివేణి మరియు అంగన్వాడీ టీచర్లు రజిత ఇందిరా కరుణ రాహేలు ఆయా సుజాత బేబీ ఆశలు కమల సీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధిర బస్టాండ్ పనుల పరిశీలన

మధుర్,
సెప్టెంబర్,25, వుదయం, ప్రతినిధి:

మధిరలో నిర్మాణంలో ఉన్న నూతన బస్టాండ్ పనులను టీజిఎస్ ఆర్టిసి కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ శుక్రవారం పరిశీలించారు.ఆయనతో పాటు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. శిరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఎం) ఏ.రాజేశ్వర్ రెడ్డి నూతన బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధిర ఆర్టీసీ డిపోను సందర్శించిన పి. సోలమన్ డిపోలోని ఆదాయం, వ్యయాల వివరాలను పరిశీలించి, డిపో పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆదాయం పెంపు, ఖర్చుల నియంత్రణ,సంస్థకు మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగిన ఆదేశాలు,సూచనలు చేశారు. డిపో నిర్వహణ, బస్సుల నిర్వహణ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, ఆదాయాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ టి. దేవరాజు,అధికారులు, సిబ్బంది డిపోలోని పరిస్థితులు, సమస్యలు, అవసరాలను జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామగిరి పాఠశాలకు రూ.1.50 లక్షలు

ఏలిశాల రవిప్రసాద్ మాట్లాడుతూ

నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ సెప్టెంబర్ 25

నల్గొండ పట్టణ కేంద్రంలో రామగిరిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను వై ఆర్ పి ఫౌండేషన్ అధినేత ఏలిశాల రవిప్రసాద్ తన సొంత నిధులు రూ. 1,50,000/ వెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల పునరుద్ధరణ పనులను పరిశీలించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక 41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావడం గర్వకారణం. రవిప్రసాద్ సేవా దృక్పథం అభినందనీయం" అని కొనియాడారు.ఏలిశాల రవిప్రసాద్ మాట్లాడుతూ"విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం. నేను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల రుణం తీర్చుకోవడానికే వై ఆర్ పి ఫౌండేషన్ ద్వారా ఈ చిన్నప్రయత్నం చేశాను.డబ్బు సంపాదించడం కంటే, నలుగురికి ఉపయోగపడే పని చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది రామగిరి బాలుర పాఠశాలలో చదివే పిల్లలంతా గొప్ప స్థాయికి ఎదగాలన్నదే నా కోరిక. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువులకు వైఆర్ పి ఫౌండేషన్ తరపున నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో. అడ్వకేట్ రాఘవ, గుత్తా రవీందర్ , గార్లపాటి పురుషోత్తం, వై ఆర్ పి ఫౌండేషన్ టీం సభ్యులు , కార్పొరేటర్ లో యామకవిత దయాకర్ , అల్లి సుభాష్ యాదవ్ , పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని రవిప్రసాద్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

వేంసూర్ కు గోదావరి నీళ్లు

సత్తుపల్లి
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

వర్షాభావ పరిస్థితుల కారణంగా బోర్లు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న వేంసూర్ మండల రైతుల పరిస్థితిని గమనించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , గోదావరి జలాలను బేతుపల్లి చెరువుకు పంపించి, తద్వారా ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూర్ మండలానికి గోదావరి జలాలు అందేలా తక్షణ ఏర్పాట్లు చేయవలసిందిగా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.

ఎన్జీ విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు

*** నల్గొండ జిల్లా టూరిజం డిపార్ట్ మెంట్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ ఆలీ**
*** నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్**

నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25

ఈరోజు నల్గొండ పట్టణ కేంద్రంలో నల్గొండ జిల్లా టూరిజం డిపార్ట్ మెంట్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ ఆలీ మాట్లాడుతూ ఒక ప్రకటన లో తెలుపుతూ రేపు అనగా 26 9 2026 న హైదరాబాద్, శిల్పారామంలో జరిగే టూరిజ వేడుకలకు రాష్ట్రస్థాయిలో సోషల్ మీడియా క్యాంపెయిన్ లో ప్రకటించగా నల్గొండ జిల్లాకు చెందిన నాగార్జున ప్రభుత్వ కళాశాల అటానమస్ కళాశాలకు మూడు బహుమతులు దక్కాయి అని మొత్తం ఐదు కేటగిరీలలో పోటీలు జరగగా మొదటి కేటగిరీలో షార్ట్ ఫిలిం సోషల్ మీడియా విభాగంలో పి నిచ్చల,మూడవ కేటగిరీ అయిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ విభాగంలో నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన జ్యోత్స్న కు కమ్యూనిటీ ఆక్టివిటీలో నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన బి నాగార్జున,మణిచరణ్, ఉదయ,రాఘవేంద్ర, శంకర్ టీం కు బహుమతులు తీసుకోబోతున్నారు తెలియజేశారు.ఈబహుమతులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తీసుకు పోతున్నారని అన్నారని అన్నారు. ఈ సందర్భంగా నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ బహుమతులు తీసుకోబోతున్న విద్యార్థులను, జిల్లా యువ టూరిజం కోఆర్డినేటర్ నర్సింగ్ కోటయ్య గారిని అభినందించారు

యంగ్ ఇండియా పాఠశాల స్థల సర్వేను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

*** సర్వే నంబర్ 549/1లో సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

ఇల్లందు నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన సర్వే నంబర్ 549/1లోని స్థలంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొంతమంది రైతులు తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో, న్యాయస్థానం ఆదేశాల మేరకు చేపడుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్మాణం కోసం సర్వే నంబర్ 549/1లో సుమారు 20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ రికార్డులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వివరాలు, పాత నక్షాలు, పట్టాదారు పాస్‌బుక్‌లు, భూభారతి రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులతో సరిపోల్చి, భూమి విస్తీర్ణం, సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, సర్వే వివరాలు, నక్షాలు, ఇతర భూ సంబంధిత పత్రాలను సమగ్రంగా పరిశీలించి, వాటి ఆధారంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే సందర్భంగా అందుబాటులో ఉన్న రికార్డులను పరిగణనలోకి తీసుకుని భూముల సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ వద్ద ఉన్న పాత పట్టాదారు పాస్‌బుక్‌లు, ఇతర భూ సంబంధిత పత్రాలను కలెక్టర్‌కు చూపించారు. తాము గతంలో ఆయా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ వచ్చామని, తమ భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని కోరారు.పాఠశాల నిర్మాణానికి భూమి అవసరమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు న్యాయం సమర్పించిన పత్రాలతో పాటు అధికారుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్, సర్వే నంబర్ 549/1లో అన్ని సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో సర్వే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రికార్డుల ఆధారంగా వాస్తవ భూ సరిహద్దులను నిర్ధారించి, సమగ్ర నివేదికను సమర్పించాలని రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇల్లందు తహసీల్దార్ ఖాసిం, సహాయ సంచాలకులు సర్వే శ్రీనివాస్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి నెలకొరిగిన మహావృక్షం

చెట్టును తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేసిన సర్పంచ్ కంచం గోపి అనుచరులు.

మధిర,
సెప్టెంబర్,25, వుదయం, ప్రతినిధి:

రాయపట్నం ప్రధాన రహదారిపై శుక్రవారం నాడు భారీ వర్షానికి మహావృక్షం నేలకొరిగి రహదారికి అడ్డంగా పడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.సమాచారం అందుకున్న మధిర టౌన్ సీఐ దోమల రమేష్ వెంటనే పోలీస్ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించారు. విషయం తెలుసుకున్న రాయపట్నం సర్పంచ్ కంచం గోపి అనుచరులు అర్ధరాత్రి సైతం స్పందించి జేసీబీ, క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. సకాలంలో స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కంచం గోపి అనుచరులకు వాహనదారులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

గోదావరి వరదపై అప్రమత్తంగా ఉండాలి

*** క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో కురుస్తున్న వర్షాలు, గోదావరి వరద పరిస్థితిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.. జిల్లాలో వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా గోదావరి నీటి మట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి సిబ్బంది విధులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న వంతెన మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పాఠశాలల్లో తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రస్తుతం వర్షాల కారణంగా పంటలకు ఎలాంటి నష్టం జరగలేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పంటలు, ఇళ్లు, ఇతర ఆస్తుల పరిస్థితిని పరిశీలించి నష్టం జరిగినట్లయితే వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు.
అన్ని శాఖల అధికారులు తమ హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గోదావరి వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చెట్లను తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేసిన సర్పంచ్ కంచం గోపి అనుచరులు.

మధిర,
సెప్టెంబర్,25, వుదయం, ప్రతినిధి:

రాయపట్నం ప్రధాన రహదారిపై శుక్రవారం నాడు భారీ వర్షానికి మహావృక్షం నేలకొరిగి రహదారికి అడ్డంగా పడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.సమాచారం అందుకున్న మధిర టౌన్ సీఐ దోమల రమేష్ వెంటనే పోలీస్ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించారు. విషయం తెలుసుకున్న రాయపట్నం సర్పంచ్ కంచం గోపి అనుచరులు అర్ధరాత్రి సైతం స్పందించి జేసీబీ, క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. సకాలంలో స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కంచం గోపి అనుచరులకు వాహనదారులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన

రూ.20 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

మునగాల,
సెప్టెంబర్ 25 (వుదయం):

మునగాల మండల పరిధిలోని గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య గ్రామ పంచాయతీ తరపున ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అమరబోయిన మట్టయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే గ్రామ ప్రజలకు పంచాయతీ సేవలు మరింత సౌకర్యవంతంగా అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.పంచాయతీ భవనానికి స్థల దాతల ఉదారతనూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దాతలు స్థలాన్ని అందించడం పట్ల గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సారెడ్డి నర్సిరెడ్డి, సారెడ్డి మోహన్ రెడ్డి, సారెడ్డి పాపిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సారెడ్డి లక్ష్మమ్మ, నారాయణ రెడ్డి, బుచ్చమ్మ, ధనమ్మ, భాస్కర్ రెడ్డి, ప్రశాంతి, భాస్కర్ రెడ్డి, శ్వేత, దిలీప్ తదితర కుటుంబ సభ్యులు 300 గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి అందజేశారు.అదేవిధంగా కదిర భారతమ్మ, కోటిరెడ్డి సతీమణి, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 50 గజాల స్థలాన్ని అందజేశారు. గ్రామ అభివృద్ధికి విలువైన స్థలాన్ని అందించిన దాతలకు గ్రామ ప్రజల తరపున సర్పంచ్, ప్రజాప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థల దాతలను గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించిన స్థల దాతల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పగిళ్ల మైబు సైదులు, పంచాయతీ కార్యదర్శి డి. సైదులు, చైర్మన్ చంద్రయ్య, పి. సోమేశ్వరరావు, పీఆర్ఏఈ వసంత, శ్రీనివాస్ రెడ్డి, గుడి చైర్మన్ ఎస్కే సైదా, జిల్లా కార్యదర్శి, వార్డు సభ్యులు కే. శ్రీను, జి. శ్రీను, ఎస్. ఉప్పలయ్య, ఎం. జయమ్మ, ఎన్నో ప్రియాంక, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం కదిర భారతమ్మ, కోటిరెడ్డి సతీమణి, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 50 గజాల స్థలాన్ని అందజేశారు. గ్రామ అభివృద్ధికి విలువైన స్థలాన్ని అందించిన దాతలకు గ్రామ ప్రజల తరపున సర్పంచ్, ప్రజాప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థల దాతలను గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించిన స్థల దాతల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పగిళ్ల మైబు సైదులు, పంచాయతీ కార్యదర్శి డి. సైదులు, చైర్మన్ చంద్రయ్య, పి. సోమేశ్వరరావు, పీఆర్ఏఈ వసంత, శ్రీనివాస్ రెడ్డి, గుడి చైర్మన్ ఎస్కే సైదా, జిల్లా కార్యదర్శి, వార్డు సభ్యులు కే. శ్రీను, జి. శ్రీను, ఎస్. ఉప్పలయ్య, ఎం. జయమ్మ, ఎన్నో ప్రియాంక, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కలకోవలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గ్రామ ప్రజలు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ మండవ వెంకటాద్రి

మునగాల,
సెప్టెంబర్ 25 (వుదయం):-

మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో శుక్రవారం అర్హులైన గ్రామ ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సిబ్బంది సమక్షంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామస్థాయిలో అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. స

శ్రీ సిద్ధి వినాయక రథయాత్ర

పటాన్చెరు
సెప్టెంబర్ 25 వుదయం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజక వర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి పర్వ దినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవ, రథయాత్ర కార్యక్రమా ల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని.. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. స్వామి వారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్ర జలందరూ సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.దేవాలయాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాజగోపురాలు పూర్తి చేయడం జరి గిందని.. సాలహారం పనులు త్వరలో పూర్తికానున్నయని తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 11 రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవా లు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు.

రక్తదాన, అన్నదాన సేవా కార్యక్రమాలు

సంగారెడ్డి,
సెప్టెంబర్ 25, 2026: వుదయం

తెలంగాణ రక్షణ సేన పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కే. దయాకర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించు కొని ఆయన మిత్రబృందం ఆధ్వర్యం లో* సంగారెడ్డి పట్టణంలోని త్రిశూల్ బాంకెట్ హాల్ నాలుగో అంతస్తులో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి గారి అభిమానులు, కార్యకర్తలు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కే. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, "రక్తదా నం మహాదానం.మనం చేసే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది రోగుల ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం ఒక గొప్ప సేవాభాగ్యం. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న రోగులను ఆదుకోవాలి" అని అన్నారు.అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. *కే. దయాకర్ రెడ్డి గారు తన సతీమణి సంఘమిత్ర* గారితో కలిసి రోగులకు స్వయంగా అన్నదానం వడ్డించారు.ఈ కార్యక్రమంలో, చంద్రిక కర్నాకర్, గోపాల్ రెడ్డి, కృష్ణ, రాహుల్, మనోజ్ రెడ్డి, రజనీకాంత్ ,ఖలీల్, వాజిద్, ప్రియా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమా లతో నిర్వహించడం ద్వారా రక్తదానం, అన్నదానం వంటి సామాజిక సేవల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.j

గుమ్మడిదల మండలంలో ఫామ్ పాండ్స్, టమాటా సాగు పరిశీలన

గుమ్మడిదల,
సెప్టెంబర్ 25 (వుదయం) :

గుమ్మడిదల మండలంలోని నాగిరె డ్డిగూడెం గ్రామంలో సురేందర్ రెడ్డి గారి పొలంలో ఫామ్ పాండ్ ను జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. సోమేశ్వర రావు, డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జి. అనుష రెడ్డి గారు సందర్శించడం జరిగింది. ఇప్పుడు ఉన్న ఎల్ నినో ప్రభావం ఉన్నందున రైతులు ఫామ్ పాండ్ ను కట్టుకొని నీళ్ళను స్టోర్ చేసుకొని పంటలకు ఉపయోగించుకో వచ్చని అన్నారు.అలాగే, రైతు సుధాకర్ రెడ్డి పొలంలో టమాటాలో స్టేకింగ్ పద్ధతిని పరిశీలించడం జరిగింది. కూరగాయ సాగులో స్టేకింగ్ పద్ధతిని పాటించడం ద్వారా దీర్ఘకాలంలో పంట దిగుబడిని పొందవచ్చని మరియు నాణ్యమైన పంటను మరియు ధరను రైతులు పొందవచ్చని వారు తెలిపారు.

భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేయాలి

– ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్‌రావు
ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములు కోల్పోయే రైతులకు ప్రభు త్వం తగిన న్యాయం చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు కోరారు. శుక్రవారం భోరజ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదిలా బాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడారు. రైతుల భూములకు అధిక ధర లభించేలా చూడడంతో పాటు భూ నిర్వాసిత కుటుంబాలకు మొదటి ప్రా ధాన్యంతో ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశా రు.ఈ అంశంపై ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేయడంతో పాటు జిల్లా కలెక్ట ర్‌కు లేఖ ద్వారా కోరినట్లు సంతోష్‌రావు తెలిపారు. కార్యక్రమంలో బత్తుల శ్రీని వాస్, శాంతన్‌రావు, సర్పంచ్ వామన్, ప్రభాకర్, అశోక్, నిఖిలేష్, నారాయణ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందాలి .

అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి .
*తల్లులు, గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

*సంగారెడ్డి,
సెప్టెంబర్ 25 వుదయం :

* పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టి కాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

9వ పోషణ మాసం సందర్భంగా శుక్ర వారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన అంగన్వాడీ-మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలను విస్తృ తంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోషణపై అవగాహన కార్యక్రమాలు ఒక నెలకే పరిమితం కాకుండా నిరంతరం కొన సాగించేలా కార్యాచరణ రూపొందిం చాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వా డీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలు అంగ న్వాడీ కేంద్రాల కు క్రమం తప్పకుండా తీసుకువెళ్లాలని తల్లులకు సూచించారు .అంగన్వాడీసేవలను సద్వినియోగం చే సుకోవాలని కలెక్టర్ అన్నారు తల్లిదం డ్రులు ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువును నమోదు చేయించి, వారి ఎదుగుదలకు అనుగుణంగా అవసరమైన పోషకాహా రం అందేలా చూడాలన్నారు. పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ పౌష్టికాహారం తో పాటు ఆటలు, పాటలు, బొమ్మల ద్వారా ప్రాథమిక విద్య అందిస్తున్నట్లు తెలిపారు.బాలామృతంతో పాటు ఇతర పౌష్టికాహారాన్ని కూడా పిల్లలకు అందిం చాలని, తీవ్రమైన, మధ్యస్థ పోషకాహార లోపం, తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారుల ను ఆదేశించారు.సూపర్‌వైజర్లు, సీడీపీ ఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. *చిరుధాన్యా లను ఆహారంలో భాగం చేసుకోవాలి.* తెలంగాణను మిల్లెట్స్ ఫుడ్ స్టేట్‌గా పిలుస్తారని కలెక్టర్ తెలిపారు . పోషక విలువలు అధికంగా ఉండే చిరుధాన్యా లను రోజువారీ ఆహారంలో భాగం చేసు కోవాలని సూచించారు.కూరగాయలు, ఆకుకూరలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయధాన్యాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను గర్భిణులు, బాలింతలు, మహిళలు వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పౌష్టికాహార ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, బియ్యం సరఫరా తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన బియ్యం, పౌష్టికా హారం అందేలా నిరంతరం పర్యవేక్షిం చాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించా లని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న అంగ న్వాడీ కేంద్రాల భవనాల స్థితిగతులను పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ని ర్వహణ, సరఫరాల్లో లోపాలు, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు బేబీ వెయింగ్ మిషన్ల ను పంపిణీ చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పోషణపై విస్తృత అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని తెలిపారు. ఐదే ళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలు, వినికిడి లేదా మాట సమస్యలు, నడకలో ఇబ్బందులు, పుట్టుకతో వచ్చే లోపాలు, మెదడు సంబంధిత సమస్యలు, రక్తహీ నత లేదా పోషకాహార లోపాలను గు ర్తించిన వెంటనే అంగన్వాడీ సిబ్బందికి సమాచారం అందించి, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏరియా ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం,గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పోషణ మాసం లక్ష్యాలను సా ధించాలని అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారిణి లలితాదేవి, ఐసీడీ ఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారు లు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనంతారం భూములపై 22ఏ నిషేధం ఎత్తివేయాలి

పేద రైతుల భూములను పరిశీలించాలి
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్

గుమ్మడిదల,
సెప్టెంబర్ 25 (వుదయం) :

అనంతారం గ్రామంలోని సర్వే నంబర్లు 173, 174లోని భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై బీఆర్ఎ స్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పేద రైతులకు సంబంధించిన భూముల విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కోరారు.1965లో పేదలకు భూములకే టాయింపుసర్వే నంబర్ 173లో మొత్తం 59 ఎకరాలు ఉండగా, అవన్నీ పట్టా భూ ములేనని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సర్వే నంబర్ 174లో 110 ఎకరాల 21 గుంటల భూమి ఉండగా, అందులో 21 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి అని, మిగతా భూములు పట్టా భూములని పేర్కొన్నారు.సర్వే నంబర్ 174లో 39.19 ఎకరాలను 1965లో ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల కోటా కింద కేటాయించిందని, అనంతరం కోర్టు ఆదేశాలతో విక్రయ హక్కులు పొంది 1975లో స్థానిక పేద రైతులకు విక్ర యించినట్లు తెలిపారు. మరో సుమారు 50 ఎకరాలను కూడా అప్పటి ప్రభుత్వం 1965లో గ్రామంలోని పేద రైతులకు కేటాయించిందన్నారు.రికార్డులను పరిశీలించాలని డిమాండ్ 1978-79 రెవెన్యూ రికార్డుల్లో భూములు పొందిన రైతుల పేర్లు ఉన్నాయని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గతంలో ప్రభుత్వం పట్టాలు, రిజిస్ట్రేషన్లు కూడా చేసిన భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం 173, 174 సర్వే నంబర్లలో 150 మందికి పైగా రైతులు సంబంధిత రికార్డులను పరిశీలించి అర్హత ఉన్న పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించా లని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ అధ్వ ర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు

వైభవంగా రాంమందిర్ వినాయక నిమజ్జనం.. పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్*

సదాశివ పేట్. వుదయం

సదాశివపేట పట్టణంలోని రాంమందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చి, భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సుల తో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషా లు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రతి ఒక్కరి కీ అభినందనలు తెలిపారు. ప్రజలంతా ఐకమత్యంతో, సోదరభావంతో పండు గలను జరుపుకోవాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలప డాలని ఆకాంక్షించారు. వినాయకుడి కృపతో సంగారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థిం చారు.కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, కోదూరు అంజన్న, చింత గోపాల్, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, నగేష్, చెన్నకర్, సంక్షేయ్ గౌడ్,నిజాం పురం అశోక్ , జోగులు ,మల్లికార్జున, వంశీకట్కం కిరణ్ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ చేయూత..!

ప్రభుత్వ విద్యకు నగదు ప్రోత్సాహం
సంగారెడ్డి వుదయం :

పేదరికాన్ని జయించి విద్యలో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్తు హై స్కూల్ మల్కాపూర్, కొండాపూర్ మండలం కు చెందిన విద్యార్థిని ఎ. వర్షిత కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 10 వ తరగతి పరీక్షలో 594 మార్కులు సాధించి విశేష ప్రతిభ క నబరిచింది. ఆమెతో పాటు మరో విద్యా ర్థిని కె. మౌనిక కూడా 592 మార్కులు సాధించగా.. రూ.3 లక్షల ప్రోత్సాహకా న్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించిం ది.హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరఫున ఈ నగదు ప్రోత్సాహకాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారు అంద జేశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిం చి కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ .ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మరింత కృషి చేసి సమాజానికి ఆదర్శంగా నిల వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ క్యాషి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎం డి ప్రవీణ్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ వరుణ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, హైదరాబాద్ జోనల్ మేనేజర్ నరేందర్ , సంగారెడ్డి డివిజన్ ఏజీఎం విజయ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ , స్థానిక మల్కా పూర్ పాఠశాల హెడ్మాస్టర్ యాదగిరి , ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

అల్లం కుంటను రక్షించాలని ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష

జన్నారం,
సెప్టెంబర్25(వుదయం విలేఖరి)

జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలోని కబ్జా కు గురైన అల్లం వారి కుంట ను రక్షించాలని కోరుతూ గ్రామనికి చెందిన పలువురు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 160, 161 లో గల 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురై ప్రస్తుతం రెండు ఎకరాలే మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై గతంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధి గా సర్వే చేసి రిపోర్ట్ ను పై అధికారులకు పంపించామని,అయినా కూడా ఫలితం లేదని అన్నారు. కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని కుంటను పరి రక్షించాలని లేనియెడల గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో సముద్రాల శంకర్, దాసరి తిరుపతి, ఆకుల మధు, రవి,రాజు నాయక్ తదితరులు పాల్గొ న్నారు

వట్టిపల్లి లో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు*

☐ కార్యకర్తలు మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు
వట్‌పల్లి,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన సేవలకు కృ తజ్ఞతలు తెలుపుతూ వట్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బీజేపీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు రక్త దానం చేశారు.

ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా నాయకుడు పట్లోళ్ల అరవింద్ మాట్లా డుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగదీ శ్వర్ హాజరయ్యారు. వట్‌పల్లి మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, రేగోడు మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, అల్లా దుర్గ్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు అరవింద్ పాటిల్, వట్‌పల్లి మండల ఉపాధ్య క్షుడు వెంకట్రావు , జనరల్ సెక్రటరీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీల వారీగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

* గ్రామ అవసరాలకు అనుగుణంగా వీజీపీపీలను పకడ్బందీగా సిద్ధం చేయాలి
* వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై సర్పంచులు, అధికారులతో అదనపు కలెక్టర్ పాండు సమీక్ష .

సంగారెడ్డి,
సెప్టెంబర్ 25: వుదయం.

జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి స్థానిక అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులు, లోటుపాట్లను పరిగణనలోకి తీసుకుని సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొం దించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు సూచించారు. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక (VGPP) ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి అవకా శాలు, ప్రకృతి విపత్తుల ప్రభావాలను తగ్గించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటో రియంలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామపంచా యతీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి హామీ పనుల గుర్తింపు, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సర్పంచు లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధి కారులతో అదనపు కలెక్టర్ సమీక్ష ని ర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ.. ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించిన అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టా ల్సిన పనులు, సామాజిక, భౌగోళిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులు, లోటుపా ట్లను సమగ్రంగా పరిశీలించి ప్రణాళిక లు రూపొందించాలన్నారు. గ్రామాల్లో నీటి భద్రత, నీటి సంరక్షణకు సంబం ధించిన పనులను ప్రాధాన్యతతో గుర్తిం చాలని అదనపు కలెక్టర్ సూచించారు. చెరువుల పునరుద్ధరణ, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, ఫారం పాండ్లు తదితర పనులను అవ సరమైన ప్రాంతాల్లో చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. వర్షపు నీరు వృథాగా వెళ్లకుండా ఓడిసి పట్టి భూగర్భ జలమట్టాలను పెంచే చర్యలకు ప్రాధా న్యత ఇవ్వాలని తెలిపారు.ప్రతి సర్పంచ్ చొరవ తీసుకుని గ్రామంలో నీటి సంర క్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే విధంగా ఫారం పాండ్లను ఏర్పాటు చేయడంతో పాటు, సాధ్యమైన మేరకు ప్రతి రైతు పొలంలో నీటి నిల్వకు అవసర మైన పనులను గుర్తించాలని తెలిపారు. ప్రజలకు, వ్యవసాయానికి, పశుపో షణకు అవసరమైన నీటి వనరులను గుర్తించి గ్రామస్థాయిలో నీటి భద్రతా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కూలీలకు నిరంతరం పనులు అందుబా టులో ఉండేలా ముందుగానే పనులను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామాని కి వాస్తవంగా అవసరమైన పనులకు ప్రా ధాన్యత క్రమంలో ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామాల్లో పేద, నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించే లా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టా లని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచే పనులను వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక లో చేర్చాలని అన్నారు. గ్రామాలకు అవసరమైన పనులను ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, వ్యవసాయ, మత్స్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు పర స్పర సమన్వయంతో గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఒకే పని వివిధ శాఖల ద్వారా పునరావృతం కాకుండా సమన్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. గ్రామాల్లో ప్రభు త్వ భవనాలు, కిచెన్ షెడ్లు, ప్రహరీల నిర్మాణం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పనులను కూడా స్థానిక అవసరాలకు అనుగుణం గా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. వరదలు,కరువు వంటి ప్రకృతి విపత్తుల ప్రభావాలను తగ్గించే పనులతో పాటు వాతావరణ మార్పులను తట్టుకునే సా మర్థ్యాన్ని పెంచే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామపం చాయతీ కార్యదర్శులు గ్రామసభలో ఆమోదం పొందిన పనుల వివరాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, పనుల ఎంపికలో ప్రజల భాగస్వా మ్యాన్ని పెంచాలని అదనపు కలెక్టర్ అన్నారు.గుర్తించిన పనులకు గ్రామసభ ఆమోదం పొందిన అనంతరం నిర్దేశిత నిబంధనల ప్రకారం పనులను చేపట్టా లని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఓ జ్యోతి, డీపీఓ మల్లారెడ్డి, అదనపు డీఆ ర్‌డీఓ బాలరాజు, గ్రామ సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీ డీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సేవలో.. చైర్‌పర్సన్ అనూషా సతీష్

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

వినాయక నిమజ్జన వేడుకల్లో మున్సిప ల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ దంపతులు గణనాథుని పట్ల తమ భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. పట్టణంలోని నేతాజీ చౌక్ కూడలికి వివిధ ప్రాంతాలు, పల్లెల నుంచి తరలివచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ.. వారికి స్వయంగా ప్రసాదం అందించారు. నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తు లతో మమేకమై.. వారితోకలిసి వేడుకల సందడిలో భాగస్వామ్యమయ్యారు. దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల పట్ల ఆప్యాయత చూపుతూ.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా అపసరమైన సహకారం అందిస్తూ.. మున్సిపల్ చైర్‌పర్సన్

75 పైసలతో మొదలై.. 65 ఏళ్లుగా గణపతి ఉత్సవం

-వ్యవస్థాపకుడికి ఘన సన్మానం

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

చిన్ననాటి మిత్రులతో కలిసి కేవలం 75 పైసలతో ఓ చిన్న మట్టి గణపతిని కొనుగోలు చేసి కొలిపుర కాలనీలో ప్రారంభించిన వినాయక ఉత్సవం.. 65 ఏళ్లుగా ఆధ్యాత్మిక వారసత్వంగా వెలుగొందుతోంది. ఈ సుదీర్ఘ ఉత్సవ ప్రస్థానానికి గుర్తుగా వ్యవస్థాపకుడు, ప్రభుత్వ విశ్రాంత హెడ్‌మాస్టర్ ఎల్మా ల్వార్ విలాస్‌ను సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్ర మోద్‌కుమార్ ఖత్రి, సభ్యులతో కలిసి కొలిపుర కాలనీలోని గణపతిని దర్శిం చుకున్నారు. అనంతరం విలాస్‌ను శాలువాతో సత్కరించారు."కొలిపు రలో ఏళ్లుగా కొనసాగుతున్న గణేశ్ ఉత్సవం వెనుక విలాస్ చేసిన కృషి అభి నందనీయం.ఆయన సేవలను గుర్తించి సన్మానించడం గర్వంగా ఉంది" అని ప్రమోద్‌కుమార్ ఖత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలాస్ 65 ఏళ్ల నాటి జ్ఞాప కాలను గుర్తుచేసుకున్నారు. చిన్ననాటి మిత్రులతో కలిసి 75 పైసలకు మట్టి గణ పతిని కొనుగోలు చేసి కొలిపురలో ప్రతి ష్ఠించినట్లు తెలిపారు. అప్పట్లో చిన్నగా ప్రారంభమైన ఉత్సవం నేటికీ కొనసాగు తూ రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంప్రదాయాన్ని గుర్తించి సనాతన హిందూ ఉత్సవ సమితి తనను సన్మానిం చడం సంతోషంగా ఉందని పేర్కొన్నా రు. కార్యక్రమంలో MEO సోమయ్య, సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు కందుల రవీందర్, విజయ్, గణేశ్ మండలి సభ్యులు బీర్కూర్‌వా ర్ నాగేష్, దిలీప్, వెంకటి, రూపేష్, స్వామి,సతీష్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాలు

జన్నారం,
సెప్టెంబర్ 25 (వుదయం విలేఖరి)

జన్నారం మండలంలోని పలు గ్రామా లలో శుక్రవారం రోజున అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. కిష్టాపూర్ 1, 2,మోర్రిగూడ, లోతోర్రే గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా సామాజిక వేడుకలు నిర్వహించి గర్భిణీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సం దర్భంగా ఆయా ఐసీడీఎస్ సూపర్వైజర్ లు సంగ కవిత,పి.వాణి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం ఎంతో కీల కమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకా హారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పుట్టినప్పటి నుండి ఇప్పటి వరకు నార్మల్ బరువు, ఎత్తు ఉన్న పిల్లలతో వెల్ బేబీ షో నిర్వహించారు. పౌష్టికాహార పదార్థాలు తయారు చేసుకొని తీసుకు వచ్చిన తల్లులకు బహుమతులు అంద జేశారు. అనంతరం పోషణపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మోర్రిగూడ సర్పంచ్ విజయ,కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, లోతోర్రే సర్పంచ్ బోడ శంకర్ లు మాయా గ్రామాలలోని అం గన్వాడి సెంటర్లకు హాజరై ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందిస్తున్న సేవలు ఉపయోగించుకోవాలని, అం గన్వాడీలోనే పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేయించాలని తల్లిదండ్రులను కోరారు.లోతోర్రే అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీకి శ్రీమంతం చేశారు. వ్యక్తిగ.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృపారాణి, కళావతి, సరోజ, స్వరూప, వనిత, యశోద, నస్రీన్, సుమలత,లోతె ర్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, రిటైర్డ్ హెచ్ఎం మధుసూదన్, స్కూల్ చైర్మన్ స్వప్న, స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఆయాలు, ఆశా, వీవీ లీడర్స్, గర్భిణీ, బాలింతలు, పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో సత్తా చాటిన స్లేట్ విద్యార్థులు.. జోనల్ కు ఎంపిక.

జన్నారం,
సెప్టెంబర్ 25 (వుదయం విలేఖరి)

Iస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడా పోటీల్లో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.అండర్ 17 మరియు అండర్ 14 బాల బాలికల విభాగాల్లో జోనల్ స్థాయికి స్లేట్ సీబీఎస్ఈ స్కూల్ నుండి వి.సాత్విక్, కే.సాయి దీక్షిత్,వీ. రితిక, ఎల్. వర్షిణి, వి. శ్రీహిత, ఏ.శ్రీ వర్ష. అలాగే స్లేట్ హై స్కూల్ నుండి కే. హర్షవర్ధన్,బి.కార్తీక్, పి.శ్రీ నిత్య,బి. గాయత్రి దేవి,బి. రిశ్విక్,కె.ఆర్యన్,టి. కృష్ణ తేజ, ఆర్. అక్షర లు ఎంపికయ్యా రు.ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయి నుంచి జోనల్ స్థాయికి ఎంపిక కావడం పా ఠశాలకు గర్వకారణమని అన్నారు. జోనల్ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కా ర్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్స్ శిరిన్ ఖాన్ మరియు ప్రియ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నగేష్, జోష్నా, వినోద్ మరియు నాగరాజ్ విద్యార్థులను అభి నందించారు

ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):



ఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన సార్వజనిక శోభాయా త్ర శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ నుంచి వైభవంగా ప్రారంభమైంది. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయా త్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లా డుతూ గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించా లని కోరారు. పోలీసుల సూచనలు, ని బంధనలు పాటించి సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ని మజ్జనానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు, పట్టణ ప్రముఖ లు, భక్తులు, అధికారులు పాల్గొన్నారు.

పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకల పంపిణీ.

జన్నారం,
సెప్టెంబర్25(వుదయం విలేకరి)

మండలంలోని కిష్టాపూర్ అంగన్వాడి విద్యార్థులకు పీసీఆర్ ఫౌండేషన్ అధ్య క్షుడు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అక్షరాభ్యాసం నిర్వహించి 50 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దయాగుణం కలిగిన మాదాడి పూర్ణచంద్రరావు పేరిట పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతు న్నామని,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడం కోసమే పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఐసి డిఎస్ సూపర్వైజర్ పి.వాణి, అంగన్వా డీ టీచర్ స్వరూప, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, సాయి కిరణ్, ఇప్ప మహేష్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యం

-మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
-కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

రిమ్స్ ఎస్ఎన్సీయూలో చోటుచేసు కున్న ఘటనలో బాధితులైన చిన్నారు లందరికీ మెరుగైన వైద్యం అందిస్తు న్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షి స్తోందని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఘటనలో ఐదుగురు చిన్నారులు మృతి చెందారని, వారి కుటుంబాలకు ప్రభు త్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషి యా ప్రకటించిందని వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడటంతో 12 మంది చిన్నారులను డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో ఏడుగురు మహారాష్ట్రకు చెందినవారని, వారి వి వరాలను నాందేడ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులకు అందించి అక్కడి అధికారులతో సమన్వయంతో ఆరోగ్య న్నారు. మిగిలిన ఐదుగురు ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారని, స్థానిక వైద్యాధి కారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో వారికి ఫాలోఅప్ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది మంది చిన్నారులు హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రుల్లో, మరో ఇద్దరు రిమ్స్‌లో చికిత్స పొందు తున్నారని కలెక్టర్ వెల్లడించారు. వారి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్య బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నాయని తెలిపారు. * 34 పడకల ఎం ఎన్ఐసీయూ *నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందు కు రిమ్స్‌లో 34 పడకల సామర్థ్యంతో ఎంఎన్ఐసీయూను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 30 పడకల తో సేవలు అందుతున్నాయని, త్వరలో మరో నాలుగు పడకలను అందుబాటు లోకి తీసుకువచ్చి మొత్తం సామర్థ్యాన్ని 34 పడకలకు పెంచుతామని పేర్కొ న్నారు. ఎంఎన్ఐసీయూలో ఆక్సిజన్ సదుపాయంతో 11 పడకలు, ఆక్సిజ న్ సదుపాయం లేని ఏడు పడకలు ఉండగా, స్టెప్‌డౌన్ యూనిట్‌లో ఆక్సి జన్ సదుపాయంతో 12 పడకలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు నవజాత శిశువుల సంరక్షణ సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

15 రోజుల్లో క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తి చేయాలి

-రిమ్స్ పనులపై కలెక్టర్ రాజర్షి షా కఠిన ఆదేశాలు

ఆదిలాబాద్,
సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మ తులు, పునర్నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను కేవలం 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించా రు. రిమ్స్‌లో చేపట్టాల్సిన అత్యవసర మరమ్మతులు, నూతన ప్రతిపాదనలు, మౌలిక వసతుల కల్పనపై శుక్రవా రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రిమ్స్‌లో తలుపులు, కిటికీలు, టాయి లెట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు, జనరేటర్లు, లిఫ్ట్, రోడ్లు, కాంపౌండ్ వాల్ తదితర అత్యవసర పనులను ఎలాంటి జాప్యం లేకుండా చేపట్టాలని సూచించారు. ఇందుకోసం మంజూరైన రూ.11.10 కోట్ల అత్యవసర నిధులతో విద్యుద్దీక రణ, రోడ్లు, భవన సముదాయాలు, మౌలిక వసతులు, శానిటేషన్ పనులు చేపట్టాలని పేర్కొన్నారు.పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, ప్రతి పనికి తప్పనిసరిగా వారంటీ, ఏఎంసీ ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల టెండర్లలో జాప్యం జరగకుండా ప్రత్యా మ్నాయ మార్గాలను పరిశీలించాలని ఆదేశించారు. అవుట్‌పేషెంట్ బ్లాక్, ప్రెగ్నెంట్ బ్లాక్ మధ్య రోగుల రాకపో కలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పనుల ధోరణులకు తావులేకుండా పూర్తి పారద ర్శకత పాటించాలని అధికారులను కలె క్టర్ ఆదేశించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్,రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీరాజ్ ఈఈ శివరామ్‌తో పాటు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వందేమాతరం సామూహిక గీతా లాపన

పెద్ద శంకరంపేట.
సెప్టెంబర్ 25 (వుదయం)ప్రతినిధి

విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ పిలుపుమేరకు నమామి భారతం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సామూహిక వందేమాతరం గీతాలా పన పెద్ద శంకరంపేటలోని శ్రీ సర స్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో శుక్ర వారం ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు..శ్రీ సరస్వతి శిశు మందిర్. సంస్కార్ విద్యాలయం. మంతన్ పాఠశాల. సాయి చైతన్య పాఠశాల డాన్ బాస్కో పాఠశాల. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో సామూహిక వందేమాతర గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు. క్రాంతి లాల్. ప్రధా నాచార్యులు లక్ష్మీనారాయణ. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. కరస్పాండెంట్ లు సీతారామారావు. గంగాధర్ గౌడ్.నాగ్ నాథ్.శ్రావణి ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం ఇందిర ఇల్లు

గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్
డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి.

వెల్దండ సెప్టెంబర్ 25 (వు దయం)

ప అమ్మ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లో భాగంగా మండల కేంద్రంలోని కదమంచి సత్య మ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్ర మంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, పసునూజు వాణి పురుషోత్తం ,మారేపల్లి మంజుల శ్రీను,నాయకులు క్యాసరపు వెంకటయ్య, బయ్య మల్ల య్య, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి ,ఎండి హమీద్ , పుట్ట యాదయ్య,తుంగ శ్రీను ,మట్ట మల్లేష్ , సాంబ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వియత్నాం దేశంలో విద్యావిధానాల అధ్యయనానికి ఎంపికైన ఉపాధ్యాయురాలు కరుణ

జన్నారం,
సెప్టెంబర్ 25 (వుదయం విలేఖరి)

జన్నారం మండలానికి చెందిన అక్క పెల్లిగూడ ప్రాథమిక పాఠశాలకు చెందిన అంకం కరుణ వియత్నాం దేశంలో విద్యావిధానాల అధ్యయ నానికి ఏంపైకింది.ప్రభుత్వం విదేశీ విద్యా అధ్యయనం కోసం ఫిన్లాండ్, ఇతర విదేశాలకు ఉపాధ్యాయులను పంపుతుంది.అందులో భాగంగా వియ త్నాంలోని విద్యావిధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం సెలెక్ట్ చేసింది అందులో మంచిర్యాల జిల్లా నుండి కరుణ సెలెక్ట్ అయింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యా యులు అజ్మీర రమేష్, నెమలికొండ కృష్ణ, కొంత మంజుల, గంధం శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. విజయకుమార్, మండల విద్యాధికారి బానావత్ రాజేందర్, చైర్మన్ రమాదేవి, పీఆర్టీయూ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శి అనుముల రాజన్న, బి.శ్రీకాంత్,నైజ, లలిత,పూజ అభినం దించారు

రాచన్న స్వామి సన్నిధిలో కాంగ్రెస్ నాయకులు

*ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉజ్వాల్ రెడ్డి, సువర్ణ మల్లన్న పాటిల్
*ప్రజల సుఖశాంతుల కోసం స్వామివారిని వేడుకున్న నాయకులు
*ఆలయానికి చేరుకున్న నాయకులకు ఘన స్వాగతం
*భక్తిశ్రద్ధలతో కొనసాగిన రాచన్న స్వామి దర్శనం

కోహీర్,
సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

కోహీర్ మండలంలోని బడంపేట్ గ్రామంలో కొలువైన ప్రముఖ దేవ స్థానం రాచన్న స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వాల్ రెడ్డి, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ. సువర్ణ మల్లన్న పాటిల్ శుక్రవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న నాయకుల కు ఆలయ నిర్వాహకులు, భక్తులు స్వాగతం పలికారు.
ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు అనంతరం రాచన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. *స్వామివారి ఆశీస్సులు పొందుతూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యా త్మిక వాతావరణం నెలకొంది.ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలుప్రజలంద రిపై రాచన్న స్వామివారి కృపాకటా క్షాలు ఎల్లప్పుడూ ఉండాలని నాయకు లుఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వా మివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తు లకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కూడా చర్చ జరిగింది. రాచన్న స్వా మివారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలం దరూ సుఖశాంతులతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కవేలి గ్రామ సర్పంచ్ నజియా లాయక్, కవేలి కృష్ణనన్న తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి పల్లకి సేవ, రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు సెప్టెంబర్ 25 వుదయం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజక వర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి పర్వ దినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించిన స్వామివా రి పల్లకి సేవ, రథయాత్ర కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని.. స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. స్వామి వారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాజగోపురాలు పూర్తి చేయడం జరి గిందని.. సాలహారం పనులు త్వరలో పూర్తికానున్నయని తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 11 రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవా లు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్,
సెప్టెంబరు 25 (వుదయం బ్యూరో):

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణా లు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశిం చారు.శుక్రవారం జిల్లాలోని పెంట్లవెల్లి మండలం వేంకల్ గ్రామంలో పర్యటిం చిన కలెక్టర్..అంగన్ వాడీ కేంద్రం,వివో భవన నిర్మాణం, రీ సర్వే ప్రక్రియను క్షే త్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, మౌలిక వసతు లను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. సొంత భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరగా.. స్థల ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీ లించారు.స్లాబ్ లెవల్ వరకు పూర్తయిన పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, మెటీరియల్ నాణ్యతను పరిశీలిస్తూ ప్రమాణాల మేరకు నిర్మాణం జరిగేలా చూడాలని, జాప్యం లేకుండా గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తర్వాత గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. రీ సర్వేను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని, భూ యజ మానులకు ఇబ్బందులు కలగకుండా సమాచారం అందిస్తూ పూర్తి చేయాలని, ప్రభుత్వ, అటవీ, పట్టా భూముల నమోదు,హద్దుల నిర్ధారణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యట నలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,జిల్లా సర్వేయర్ గిరిధర్, పెంట్లవెల్లి తహసీల్దా ర్,గ్రామ సర్పంచ్, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

ఈ నెల 25న గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

*హ్యుందాయ్, ఎయిర్‌టెల్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి ప్రముఖ కంపెనీల హాజరు
*ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారితో పాటు ప్రస్తుతం చదువుతున్న వారికీ సువర్ణ అవకాశం

గజ్వేల్,
సెప్టెంబర్ 25(వుదయం ప్రతినిధి)

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం లోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న ఉదయం 9 గంటల నుండి మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిం చనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం, ప్లే స్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. శోభ రాణి ఒక సంయుక్త ప్రక టనలో తెలిపారు. ఈ డ్రైవ్‌లో హ్యుందాయ్, క్వెస్, ముత్తూట్ ఫైనాన్స్, డిజిబైడ్, LMS, శివమ్ టెక్నాలజీస్, మేరీనా పేయింట్స్, ఎయిర్‌టెల్ వంటి పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఇంటర్, డిగ్రీ, పీజీ 2024, 2025, 2026 సంవత్సరాల్లో పూర్తి చేసిన అభ్య ర్థులతో పాటు, ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న వారు కూడా ఈ ఉద్యోగ మేళాకు అర్హులని నిర్వా హకులు పేర్కొన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు రెండు జతల రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజ రుకావాలని, ఈ అవకాశాన్ని ప్రాంతీయ నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే 8985710323 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన కమిషనర్ వెంకన్న

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ టి. వెంకన్న శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తాగునీటి పైప్‌లైన్ పనులతో పాటు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ అనుసంధాన పనులను తనిఖీ చేసి, పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా 15 ఆర్థిక సంఘం నిధులతో కాకతీయ యూనివర్సిటీ రోడ్డు రోడ్డు వద్ద ఏర్పాటు చేస్తున్న మంచినీటి పైప్‌లైన్ల పురోగతిని కమిషన్ పరిశీలించారు.
కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ రవికుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ శ్రీకాంత్, ఏఈలు తదితరులు ఉన్నారు.

రచ్చకొండ సోమయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన బొట్ల శ్రీనివాస్

రాయపర్తి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

కామ్రేడ్ రచ్చకొండ సోమయ్య మృతి పట్ల సీపీఐ, ప్రజాప్రతినిధి నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలం తీర్మాలయ పల్లి గ్రామంలో కామ్రేడ్ రచ్చకొండ సోమయ్య భౌతికకాయాన్ని సందర్శించిన సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమయ్య మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.సోమయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాడాలని బొట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బరిగల బాబు,గాజుల యాకయ్య , నరేందర్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం
అధ్యక్షురాలిగా ఈసం పుష్ప నియామకం

కొత్తగూడ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఈసం పుష్ప ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన మంత్రి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి, నియోజకవర్గ నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈసం పుష్ప అన్నారు.
అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు శాయశక్తులా పనిచేస్తానని తెలిపారు.ఈసం పుష్పను మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

యూనియన్ బ్యాంకులో స్వచ్ఛతా ఈ సేవ కార్యక్రమం

అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న స్వచ్ఛత కార్యక్రమాలు.
నర్సంపేట వుదయం ప్రతినిధి
సెప్టెంబర్ 25 :

భారతదేశ వ్యాప్తంగా యూనియన్ బ్యాంక్ శాఖల్లో నిర్వహిస్తున్న 'స్వచ్ఛతా ఈ సేవ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ద్వారకాపేట రోడ్డులో ఉన్న యూనియన్ బ్యాంక్ ప్రాంగణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ నితీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి యూనియన్ బ్యాంక్ శాఖలో 'స్వచ్ఛతా ఈ సేవ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ విధి నిర్వహణ అధికారి రమేష్, లీడ్ ఎఫ్ఎల్‌సీ భాస్కరచారి, బ్యాంకు మిత్రులు అడ్డగట్ల శంకర్, రూపిని, సీఫీఎల్ కౌన్సిలర్ హారిక వెంకన్న, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నోముల ప్రశాంత్ యాదవ్ నియామకం

కొత్తగూడ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు,కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్ ఆధ్వర్యంలో నోముల ప్రశాంత్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించారు. ఈసందర్భంగా నూతనంగా నియమితులైన ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు నోముల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్‌కు, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నోముల ప్రశాంత్ యాదవ్ తెలిపారు. మండలంలో ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నోముల ప్రశాంత్ యాదవ్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా యాదగిరి కిరణ్

కొత్తగూడ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన యాదగిరి కిరణ్ ఎన్నికయ్యారు.పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యాదగిరి కిరణ్‌కు తాజాగా ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తన ఎన్నికకు సహకరించిన మంత్రి సీతక్క, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఓబీసీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని యాదగిరి కిరణ్ తెలిపారు.

చదువుతో పాటు పరిశుభ్రతా బాధ్యత

విద్యార్థులు స్వచ్ఛతను జీవితంలో భాగం చేసుకోవాలి
ఎంపీఓ కూచన ప్రకాష్
రాయపర్తి సెప్టెంబర్ 25
(వుదయం ప్రతినిధి):

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా స్వీకరించాలని రాయపర్తి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కూచన ప్రకాష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన వాతావరణమే ఆరోగ్యకరమైన జీవనానికి, ఉన్నతమైన ఆలోచనలకు,మెరుగైన విద్యాభ్యాసానికి పునాది అని పేర్కొన్నారు. మండలం మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిర్ర వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీఓ కూచన ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ ఇల్లు, పాఠశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో చొరవ చూపాలని సూచించారు.పరిశుభ్రతపై చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్‌లో స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు.స్వచ్ఛత కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని..ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.సర్పంచ్ చిర్ర వేణు మాట్లాడుతూ.. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించడంఅభినందనీయమన్నారు.విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు A. ఉమాదేవి, ఎండి అజీమున్నీసా బేగం,
ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి విజయేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 27న చలో యాదగిరిగుట్ట

ఉద్యమకారుల ఫోరం పిలుపు!
రేగొండ మండల కేంద్రంలో గోడ పత్రిక విడుదల .
భూపాలపల్లి సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

సెప్టెంబర్ 27న చలో యాదగిరిగుట్ట సభకు రేగొండ మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు తరలిరావాలనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చలో యాదగిరి గుట్ట గోడ పత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల జిల్లా నాయకులు పున్నం రవి మాట్లాడుతూ... ఈ నెల 27 యాదగిరి గుట్టలో జరిగే సమావేశానికి జిల్లా నుండి ఉద్యమకారులు (యువత విద్యార్థులు మహిళలు కళాకారులు కార్మిక కర్షకులు) తరలి రావాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమ కారుల న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు చేశామని గత ప్రభుత్వం ఉద్యమ కారులను పట్టించుకోలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి ఉద్యమకారుల డిమాండ్ల పై స్పందించాలని కోరారు ..ఈ కార్యక్రమంలో పట్టేం శంకర్, ఐలి శ్రీధర్ గౌడ్, మైస బిక్షపతి,దాసరి తిరుపతి రెడ్డి,మడికంటి ప్రభాకర్,అశోక్ రెడ్డి,జూపాక శ్రీనివాస్,పసుల అశోక్,సంపత్,రామ్ చందర్,సదయ్య,రాసమల్ల వెంకట్,ముదురు కొల్ల సుధాకర్, తూర్పటి మల్లేష్, పాల్గొన్నారు..

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు ఆదర్శనీయం

– బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్
నర్సంపేట వుదయం ప్రతినిధి
సెప్టెంబర్ 25.

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని నర్సంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ మాట్లాడుతూ.. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశానికి, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ.. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ' భావన, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆలోచన
నేటికీ ప్రాసంగికంగా ఉందన్నారు. దేశం, సమాజం కోసం ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, నాయకులు ముత్యాల శ్రీనివాస్, నర్సయ్య,అజీమ్,అనిల్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శాఖలో ఫార్మసిస్టుల సేవలు కీలకం

-ఏరియా ఆసుపత్రి సూపరిడెంటెంట్ సుగుణాకర్ రాజు
తొర్రూరు సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

వైద్య,ఆరోగ్య శాఖలో ఫార్మసిస్టుల సేవలు కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిడెంటెంట్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోఫీహెచ్సీ, ఏరియా ఆసుపత్రి వైద్యులు శుక్రవారం సీనియర్ ఫార్మసీ ఆఫీసర్లు కె.జ్యోతి, పారుపెల్లి మహేశ్వర్, ఆర్.బి.ఎస్.కె ఫార్మసీ ఆఫీసర్ ఎన్. నిర్మల లను శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మందులు, ఔషధ భద్రత, సరైన మందుల వినియోగం మరియు రోగుల కౌన్సిలింగ్ లో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరీడెంటెంట్ లు ఝాన్సీ రాణి, ప్రమీల, జూనియర్ అనాలిస్టు ఆప్రపాలి, వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ మానస,ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో బజార్లలో నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

నీరు నిల్వ ఉండడంతో ప్రజలకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది.
సర్పంచ్ ని కార్యదర్శిని ఆదేశించిన ఎంపీడీవో.
ఖానాపురం, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

వర్షాలు కురిసినప్పుడు గ్రామంలో బజార్లలో నీరు నిల్వ ఉండడంతో గ్రామస్తులకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తక్షణమే నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ బోడ రమేష్, కార్యదర్శిని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత ఆదేశించారు. మండలంలోని బండమీదిమామిడితండ గ్రామపంచాయతీని మండల అభివృద్ధి అధికారి సందర్శించి సర్పంచ్ కి కార్యదర్శికి పలు సూచనలు చేసి గ్రామంలోని నీరు నిల్వ ఉన్న బజారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలోని ఎత్తు ఒంపులు ఉన్న (వాడలను) బజార్లను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా ముందస్తుగా మొరం బోసి చదును చేసుకోవాలని తెలుపుతూ గ్రామంలో పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సర్పంచ్ కి కార్యదర్శికి పాలకవర్గానికి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ వెంకట్రామ్, పాలకవర్గం గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

భూపాలపల్లి: సెప్టెంబర్ 25 (వుదయం విలేకరి):

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు వయోవృద్ధుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ మరియు గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007పై ప్రజలు, కుటుంబ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులను పరిరక్షిస్తూ, వారికి అవసరమైన సహాయం, భద్రత మరియు సంక్షేమ సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. వయోవృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయోవృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు, సమాజం గౌరవం, బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా వయోవృద్ధుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు చట్టపరమైన రక్షణపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జి. మల్లేశ్వరి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖ
జూనియర్ అసిస్టెంట్ అర్జున్, డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కొలగూరి సంజీవరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

భూపాలపల్లి సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ.. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశం, సమాజం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో ఆయన ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు నేటికీ దేశానికి, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి కార్యకర్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి , జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ , పెండ్యాల రాజు , అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ , బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ గాలిఫ్ , ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు
అజ్మీర రాజు నాయక్ , నాయకులు మాచినేని రవీందర్ , పోచయ్య , శంకర్ , మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

ద్వారకాపురి కాలనీ వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న అనిల్ నాయక్

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి
సెప్టెంబర్ 25.

ద్వారకాపురి కాలనీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ద్వారకాపురి కాలనీ-ప్రకాశ్‌రెడ్డిపేటలోనిర్వహించిన ద్వితీయ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహ నిమజ్జనాన్ని పురస్కరించుకుని కాలనీలో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు, కమిటీ సభ్యులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటాలు, చప్పట్లు, నృత్యాలతో భక్తులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు డా. బోడ అనిల్ కుమార్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ ద్వారకాపురి కాలనీలో నిర్వహించిన ద్వితీయ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో ఉత్సాహభరితంగా సాగాయని అన్నారు. పిల్లలు, మహిళలు, కాలనీ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత పెంపొందించేలా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. వైబ్రేట్ జూనియర్ కళాశాల అధినేత రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా కాలనీలోని కుటుంబ సభ్యులందరూ ఏకమై, మనోహర్ రెడ్డి అధ్యక్షతన గణపతి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ద్వారకాపురి కాలనీ భవిష్యత్తులో కూడా ఐక్యతకు, ఆదర్శానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, విగ్రహదాత సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు హరిబాబు, ట్రెజరర్ వినయ్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ నారా చంద్, జనరల్ సెక్రటరీ సురేష్ రెడ్డితో పాటు యాక్టివ్ సభ్యులు శ్రీను, శంకర్, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, రవి కిరణ్, మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి, యాకయ్య, రాజు, సుమన్, చందు, భాస్కర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు సుజాత, మాధవి, కవిత, రూప, అశ్విని, సరిత, అనూష, సులోచన, కళావతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి జోష్.. రూ.14.65 కోట్ల నిధుల మంజూరు

మంత్రి సీతక్క చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం
కొత్తగూడ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

కొత్తగూడ మండల అభివృద్ధికి ప్రభుత్వం రూ.14.65 కోట్ల నిధులు మంజూరు చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు రూప్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కొత్తగూడ మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని భారీగా నిధులు మంజూరు చేయించిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. భవిష్యత్తులోనూ కొత్తగూడ మండలానికి మరిన్ని అభివృద్ధి నిధులు మంజూరు చేయించి,
అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను సంపన్నులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సర్పంచ్ మేకల శంకరమ్మ
**జయశంకర్ భూపాలపల్లి: సెప్టెంబర

ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి
- అఖిల భారత రైతు కూలీ సంఘం(AIKMS) జిల్లా అధ్యక్షులు గుండేటి మల్లేశం

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు-కూలీ సంఘం (AIKMS) జాతీయ మహాసభల పోస్టర్ను తేదీ 25:09:2026 నాడు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని కోర్టు చౌరస్తా వద్ద వద్ద ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు గుండేటి మల్లేశం మాట్లాడుతూఅఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నాలుగవ జాతీయ మహాసభల సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు,మిగులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నరైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, బొట్టు రవికుమార్,మల్యాల దుర్గయ్య,మాదం కొమరయ్య, సదన్న, రాజేశ్వరరావు, గుండు రాజన్న, పులిపాక మల్లేష్,సాంబయ్య పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చ

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు, బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉష్కక్క గారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా రంగం, బీసీ వర్గాల అభివృద్ధి తదితర అంశాలను కేటీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. పెద్దపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించి, ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ తరపున నిరంతరం కృషి చేస్తామని దాసరి ఉష్కక్క తెలిపారు. యువత, విద్యార్థులు, మహిళలు, బీసీ వర్గాలు మరియు పేద ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి మరింత చురుకుగా పని చేస్తామని దాసరి ఉష్కక్క తెలిపారు. సహజంగా మరియు గౌరవంగా, ఉష్కక్కకు ఆయనంటే ఎంతో గౌరవం, అభిమానం. ఆయనలోని సహనం, వినయం, ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరికీ సమయం కేటాయించే తీరు నుంచి ఆమె ఎంతో నేర్చుకోవాలని కోరుకుంటారు. ఉష్కక్క సోదరుడు, వివిధ రంగాల్లో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న ఆమె స్నేహితులను కలుసుకుని, వారితో సమయం గడిపినందుకు కృతజ్ఞతలు. ఆయనతో జరిగిన ఆత్మీయ సంభాషణ వారిని ఎంతో ప్రోత్సహించి, స్ఫూర్తినిచ్చి, వారికి మరింత నమ్మకం, మద్దతు, ఆశను అందించింది.

రాజన్న ఆలయ పనులు వేగవంతం చేయాలి

అధికారులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం

వేములవాడ, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి) :

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వీటీవీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆలయ విస్తరణ పనులతోపాటు నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను ఆర్అండ్బీ, ఆలయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన సిబ్బందిని నియమించుకుని పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈపరిశీలనలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఏస్బీ కుమారి, ఆర్అండ్బీ ఈఈ భీమ్లానాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఆర్అండ్బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తాం

- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హామీ

మెట్ పల్లి సెప్టెంబర్ 25 (వుదయం విలేకరి)

మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి రేగుంట నుండి వేంపల్లి అండ్ చిట్టాపూర్ నుండి గుండంపెల్లి రోడ్ ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాల్సిందిగా కోరారు చిట్టాపూర్ నుండి రాఘవపేట్ రోడ్డు అభివృద్ధి కోసం మండలంలోని నడికుడ నుండి పకీర్ కొండాపూర్ మీదుగా యామాపూర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి డబుల్ రోడ్డు గా మార్చాలని వినతి పత్రాన్ని జువ్వాడి నర్సింగ రావు ను కలిసి అందజేశారు ఇందుకు జువ్వాడి నర్సింగరావు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి నడికుడ మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి చిట్టాపూర్ నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తపెల్లి రాజేందర్ కాంగ్రెస్ యువ నాయకుడు నత్తి రాము దండిక రమేష్ చిట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లల రాజేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన అందరి బాధ్యత సమిష్టి బాధ్యత

అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ వాడకంపై ఉక్కు పాదం మోపాలని సూచించారు.అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదన్నారు. తరచుగా హాస్టల్లో, బస్టాండ్ ల వద్ద తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు.డ్రగ్స్ మూలాలను సమూలంగా అంతం చేస్తామని, డ్రగ్స్ వినియోగం, అమ్మకం తదితర సమాచారాన్ని తమకు తెలియజేయాలని కోరారు.అనంతరం తల్లిదండ్రులు వయోవృద్ధుల, పోషణ సంరక్షణ చట్టాలకు సంబంధించిన పోస్టర్, బుక్ లేట్ ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, జిల్లా వైద్యాధికారి రాజగోపాల్, ఎక్సైజ్ పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యత

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ 25: వుదయం ప్రతినిధి

సహకార సంఘ సభ్యులు, రైతుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 89వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత రబీ సీజన్లో 36 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 5,05,585 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు.గుంజపడుగు శివారులో రూ.3.40 కోట్లతో పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పూర్తి చేశామని, తద్వారా సంఘానికి రూ.51 లక్షల ఆదాయం సమకూరనుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్ అకాల మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ సింగిల్ విండో కార్యదర్శి బొద్దుల సమ్మయ్య డైరెక్టర్లు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు టీకే రమేష్ మృతికి పోలీసుల సంతాపం

- రమేష్ మృతి జర్నలిజం రంగానికి తీరని లోటు
- డీసీపీ భూక్య రాంరెడ్డి

పెద్దపల్లి,(సుల్తానాబాద్) సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం పోలీసులు, విలేకరులు ఘనంగా నివాళులర్పించారు. డీసీపీ భూక్య రాంరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సీఐలు రంజిత్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, మండల విలేకరులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రమేష్ మృతి జర్నలిజం రంగానికి తీరని లోటని అన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పీఎం శ్రీ పాఠశాలలకు బైలింగువల్ డిక్షనరీలు, క్రీడా సామాగ్రి కొనుగోలుకై దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్, తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు 2026- 2027 సంవత్సరానికి గాను జిల్లాలోని 16 పి.ఎం.శ్రీ పాఠశాలలకు అవసరమైన బైలింగువల్ డిక్షనరీలు క్రీడా సామాగ్రి కొనుగోలుకై అర్హత గల వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎంపిక చేసిన (16) పి.ఎం.శ్రీ పాఠశాలల అభివృద్ధి కొరకు ఈ బైలింగువల్ డిక్షనరీలు మరియు క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఆసక్తి గల వారు తమ యొక్క దరఖాస్తులను సెప్టెంబర్ 28 లోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము నందు సమర్పించవలసిందిగా కోరడమైనది. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అదనపు సమాచారం కొరకు 9849878622 నెంబర్లో సంప్రదించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

గ్రామ పంచాయతీ భవనం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలన

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):భీమారం మండలంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా రాజలింగంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు భవన నిర్మాణ పనుల పురోగతిని నిర్మాణ నాణ్యతను పరిశీలించి పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం భీమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు నిర్మాణ పనుల పురోగతి భవనం నాణ్యత మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు చిన్నారులకు అనుకూలంగా సురక్షితమైన వాతావరణం కల్పించే విధంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి తహసీల్దార్ వసంత ఇంజనీర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ శిశు మందిరంలో సామూహిక వందే మాతర గీత ఆలాపన

కోరుట్ల సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో నమామి భారతం పేరున యావత్ దేశ వ్యాప్తంగా వారి ఆధ్వర్యంలో సుమారు 33 లక్షల మంది విద్యార్థులతో నడుస్తున్న సుమారు 15 వేల పాఠశాలల ఆధ్వర్యంలో ఒకే సమయం ఒకే స్వరం ఒకే లయతో కోటి మంది సంఖ్యతో సంపూర్ణ వందే మాతర గీతాలాపన చేయుటకు సంకల్పించిన నేపథ్యంలో కోరుట్ల లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల లో సామూహిక వందే మాతర గీతాలాపన నిర్వహించడం జరిగింది స్వతంత్ర సమర యోధులు శ్రీ బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మన కోరుట్ల లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో దేశభక్తిని పెంపొందించే సత్ సంకల్పంతో దేశం కోసం ధర్మం కోసం మేముసైతం అనే నినాదంతో ప్రతిష్టాత్మకంగా వందేమాతర సామూహిక గానాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 1250 మంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ పవిత్ర కార్యక్రమంలో మన పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు డాక్టర్ వేముల రవి కిరణ్ వనపర్తి చంద్ర మోహన్ ఎలిమిల్ల మనోజ్ కుమార్ నీలి శ్రీనివాస్ కొత్త సందీప్ తాటికొండ విశాల్ సమితి సభ్యులు చెప్పెల్లి శంకర్ ముదిగొండ రాజేశం పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ సహ ఆచార్యులు జుంబర్తి శంకరయ్య పాఠశాల శ్రేయోభిలాషులు పురప్రముఖులు విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయ బృందం అధిక సంఖ్యలో పాల్గొని మన దేశం పట్ల ధర్మం పట్ల మనకు ఉన్న భక్తి విశ్వాసాన్ని చాటుకోవడం జరిగింది.

పండుల బెడదకు చెక్.. ఓడేడులో ప్రత్యేక చర్యలు

ముత్తారం, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో పండుల సంచారంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిష్టన్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతున్న పండులను పట్టించి గ్రామస్తులకు ఉపశమనం కల్పించారు.పండుల సంచారం వల్ల పరిశుభ్రత,ప్రజారోగ్యంపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, గ్రామ కార్యదర్శి బూర్ల రాజేందర్,వార్డు సభ్యుడు దాసరి దామోదర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణానికి చెందిన జావిద్ గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాలోని రియాద్ లో ఇటీవల మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు బాధిత కుటుంబీకులకు అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గల్ఫ్ పాలసీలో భాగంగా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలిపారు ఈ పరామర్శలస్థానిక వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ వాసిద్ రహీం నాయకులు రిజ్వన్ నయీమ్ రహీం నేమురి భూమయ్య ఫరీద్ సలీం అయాన్ నవీద్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు...

మెట్ పల్లి సెప్టెంబర్ 25 (వుదయం విలేకరి)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు మన తెలంగాణ దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు విచ్చేసిన తోటి పాత్రికేయులు మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీనివాస్ రావును సత్కరించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అఫ్రోజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా బాశేట్టి హరీష్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పింజరి శివ కుమార్ పుండ్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయోద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బొల్లం రాజు మాజీ అధ్యక్షులు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా రమణ శశి కుమార్ అమ్ముల ప్రవీణ్ సమీర్ అలీ తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరేళ్ల బాలికపై పైశాచికత్వం.. నిందితుడికి యావజ్జీవ శిక్ష

పెద్దపల్లి, (సుల్తానాబాద్) సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. నిందితుడికి ఇరవై ఎనిమిది వేల రూపాయలు జరిమానా కూడా విధిస్తూ తీర్పు వెలువరించింది. అలాగే బాధిత బాలిక కుటుంబానికి మూడు లక్షల పరిహారం అందించేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండు వేల ఇరవై నాలుగు జూన్ పదమూడవ తేదీన రాత్రి సుల్తానాబాద్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న ఆరేళ్ల బాలికను నిందితుడు బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మరుసటి రోజు ఉదయం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టు విచారణలో కీలక సాక్ష్యాలను సమర్పవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడిపై నేరం రుజువైంది.పెద్దపల్లి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. స్వప్నరాణి కేసును విచారించి నిందితుడికి జీవితఖైదుతో పాటు ఇరవై ఎనిమిది వేల జరిమానా విధించారు. బాధిత బాలిక కుటుంబానికి మూడు లక్షల పరిహారం అందించేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఆదేశాలు జారీ చేశారు.పోలీసులకు ఉన్నతాధికారుల అభినందనలు, పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కేసును పకడ్బందీగా దర్యాప్తు చేశారు. సాంకేతిక, సీసీటీవీ ఆధారాలతో పాటు సాక్ష్యాలను సేకరించి, కోర్టు విచారణలో సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సమావేశంలో ఏసీపీ గజ్జి కృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకేన రవి, సీఐ రంజిత్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్ర కుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎక్స్ ఎల్ (ఎఐ) తో విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించాలి

- జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష
- ALL, AML అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నిరంతర అభ్యాసం అందించాలి
- ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 58 పాఠశాలలకు ఏఎక్స్ ఎల్ (ఎఐ) విస్తరణ
- ఏఎక్స్ ఎల్ (ఎఐ)పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏఎక్స్ ఎల్ (ఎఐ) తో విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ ఎక్సెల్ (ఎఐ) కార్యక్రమం అమలు పై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,, గత సంవత్సరం AXL AI కార్యక్రమం అమలు చేసిన పాఠశాలల్లో విద్యార్థులు యాప్‌లో గడిపిన సగటు సమయం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని, విద్యార్థులు AXL AI ద్వారా క్రమం తప్పకుండా అభ్యసించేలా పాఠశాల స్థాయిలో ప్రత్యేక టైమ్‌టేబుల్ రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

గత సంవత్సరం AXL AI కార్యక్రమం అమలు చేసిన పాఠశాలల పనితీరును సమీక్షించిన అనంతరం, ఈ విద్యా సంవత్సరంలో మరో 37 పాఠశాలలకు AXL AI కార్యక్రమాన్ని విస్తరించినట్లు, ప్రస్తుతం జిల్లాలో మొత్తం 58 పాఠశాలల్లో AXL AI కార్యక్రమం అమలు అమలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. AXL AI లోని ALL (Ass

స్వచ్ఛతయే సామాజిక బాధ్యత ప్రజలకు అవగాహన కల్పించిన ఎఫ్‌సీఐ సిబ్బంది

నల్గొండ జిల్లా వుదయం వార్త సెప్టెంబర్ 25

నల్గొండ పట్టణ కేంద్రంలో స్వచ్ఛతలో భాగస్వామ్యం స్వచ్ఛ భారత్, వికసిత భారత్ అనే సందేశంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా SHS 2026లో భాగంగా భారత ఆహార సంస్థ నల్గొండ సిబ్బంది శుక్రవారం పెద్దబండ ప్రాంతంలో ఇంటింటా స్వచ్ఛత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ సిబ్బంది పెద్ద బండలోని పలు ఇళ్లను సందర్శించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి పొడి చెత్తను ప్రత్యేకంగా సేకరించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్మించవచ్చని , తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని ఈ సందర్భంగా స్థానికులకు సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు బాబీ నాయక్, సునీత, ప్రదీప్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, శివ, సరిత, రాంబాబు, దివ్య, దీప్తి, రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు క్రాంతి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో యూత్ కాంగ్రెస్ చురుగ్గా పాల్గొనాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు

సూర్యాపేట సెప్టెంబర్ 25 వుదయం ప్రతినిధి

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్యతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యూత్ కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రారంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు హామీలతో పట్టభద్రులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అయితే పట్టభద్రులు గత పాలనను దృష్టిలో ఉంచుకుని తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యూత్ కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికల వరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యూత్ కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టీపీసీసీ సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజక వర్గాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మండల ప్రత్యేక అధికారి బి. సురేందర్

నాగిరెడ్డిపేట,వుదయం

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని డీఎల్‌పీఓ, మండల ప్రత్యేక అధికారి బి. సురేందర్ సూచించారు. శుక్రవారం గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. జీవవిచ్ఛిన్నమయ్యే, జీవవిచ్ఛిన్నం కాని, ప్రమాదకర, ఇ-వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేందుకు ఆకుపచ్చ, నీలం, ఎరుపు, నలుపు రంగుల చెత్తబుట్టలను వినియోగించాలని వివరించారు. వ్యర్థాలను వాటి ఉత్పత్తి స్థలంలోనే వేరు చేసి, శుద్ధి చేసే ప్రక్రియలో సంబంధిత పౌర సంస్థలకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ రంగుల చెత్తబుట్టలను ప్రదర్శించి వాటి వినియోగంపై విద్యార్థులకు వివరించారు. వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన డీఎల్‌పీఓ సురేందర్‌కు ప్రిన్సిపల్ ఎ. రాంప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సురేందర్‌కు జ్ఞాపికను అందజేశారు. ఆయన కృషి, వినయపూర్వక ప్రవర్తన, స్నేహపూర్వక వైఖరిని ప్రిన్సిపల్ ప్రశంసించారు. విద్యార్థులకు ఆయన అందించిన స్ఫూర్తిదాయక సమావేశాలను అభినందించారు.

అంగరంగ వైభవంగా 'భూమా జోన్ సోషల్' వేడుకలు

- **సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్న వాసవి క్లబ్బులకు ఘన సత్కారం**
- **సమాజహితమే ధ్యేయంగా వాసవి క్లబ్బుల సేవలు కొనసాగాలి**

సారపాక 25/9/26 వుదయం ప్రతినిధి:

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V106A, రీజియన్-1, జోన్-2 ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ భూమా వెంకట చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన 'భూమా జోన్ సోషల్' కార్యక్రమం సారపాకలో అంగరంగ వైభవంగా జరిగింది. వాసవి క్లబ్ గ్రేటర్ సారపాక ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించగా, జోన్ ప్రథమ మహిళ శ్రీమతి భూమా వెంకట నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభం నుంచి ముగింపు వరకు వాసవి క్లబ్ సభ్యులు, ప్రతినిధులు, ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుక సందడిగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు, సేవా పురస్కారాల ప్రదానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ Vn PROG Golden KCGF కొత్తా వెంకటేశ్వరరావు విచ్చేసి ప్రసంగించారు. అలాగే కార్యక్రమ అబ్జర్వర్‌గా Vn SILVER KCGF మాసెట్టి వరప్రసాద్ హాజరై కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. విశిష్ట అతిథులుగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ (అడ్మినిస్ట్రేషన్) Vn KCGF చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ (సర్వీసెస్) Vn 5KCGF రేపాక ధనుంజయ రాజ మనోహర్, క్యాబినెట్ ట్రెజరర్ Vn KCGF వుడతా నగేష్ కుమార్ పాల్గొని వాసవి క్లబ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రసంగించారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవడం, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వాసవి క్లబ్బులు సమాజహితంలో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయని అతిథులు పేర్కొన్నారు. సేవ అనేది కేవలం కార్యక్రమాలకు పరిమితం కాకుండా అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలిచే విధంగా ఉండాలని వారు సూచించారు. వాసవి క్లబ్ సభ్యులు పరస్పర సహకారం, సమన్వయంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి ఉపయోగపడేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం సమాజసేవలో విశేష కృషి చేసిన వాసవి క్లబ్బులకు ఘనంగా సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వాసవి క్లబ్ వనిత సారపాక, వాసవి క్లబ్ మణుగూరు క్లబ్బులకు ప్రముఖుల చేతుల మీదుగా సేవా పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయా క్లబ్బులు తమ పరిధిలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారాలు అందజేయడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో వాసవి క్లబ్బులు మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు అవసరమైన సహకారం, వైద్య సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు వంటి అనేక రంగాల్లో సభ్యులు తమ వంతు సహకారం అందిస్తూ ముందుకు సాగాలని సూచించారు. వాసవి క్లబ్స్ ద్వారా నిర్వహించే ప్రతి సేవా కార్యక్రమం సమాజంలోని మరింత మందికి చేరేలా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అతిథులు తెలిపారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న క్లబ్ సభ్యులను అభినందించారు. అనంతరం కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సెరమనీస్‌గా కేసీజీఎఫ్ ఇన్‌చార్జ్ Vn KCGF కేతేపల్లి ప్రవీణ్ వ్యవహరించారు. సభను చక్కగా నిర్వహిస్తూ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని సభ్యులకు వివరించారు. ఆయన సమర్థవంతమైన వ్యాఖ్యానం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు, జిల్లా ఆఫీసర్లు, జోన్ పరిధిలోని క్లబ్ ప్రతినిధులు, మూడు క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, మహిళా విభాగం ప్రతినిధులు, వివిధ స్థాయిల వాసవి క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యుల మధ్య పరస్పర పరిచయాలు, సేవా కార్యక్రమాలపై చర్చలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాల మార్పిడి జరిగింది. వాసవి క్లబ్ సభ్యులు సమాజ సేవలో మరింత ఉత్సాహంగా పాల్గొని అవసరమైన వారికి అండగా నిలవాలని పలువురు పిలుపునిచ్చారు. సేవా పురస్కారాలు అందుకున్న మూడు క్లబ్బుల ప్రతినిధులు మాట్లాడుతూ తమ సేవా కార్యక్రమాలను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జోన్ స్థాయిలో నిర్వహించిన 'భూమా జోన్ సోషల్' కార్యక్రమం ద్వారా వాసవి క్లబ్స్ సభ్యుల మధ్య ఐక్యత, సేవా స్ఫూర్తి, పరస్పర సహకారం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన ఈ వేడుక సేవా పురస్కారాల ప్రదానం అనంతరం ఘనంగా ముగిసింది.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి తిరుపతి

దండేపల్లి: సెప్టెంబరు 25 (వుదయం విలేకరి)

దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన అడ్డూరి తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈమేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్ పర్సన్ కవ్వంపల్లి సత్యనారాయణ,స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నియామక పత్రాన్ని శుక్రవారం తిరుపతి కి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి,నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని కాంగ్రెస్ ఎస్సీ సెల్ ను మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతానన్నారు.తనపై విశ్వాసం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు,నియామకానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలను పర్యవేక్షించిన జిల్లా ప్యానల్ బృందం

బెజ్జూర్ (వుదయం ప్రతినిధి)

మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ బెజ్జూరు ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్యానల్ బృందం పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యానెల్ బృంద సభ్యులు తరగతి గది బోధనను పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది .బోధనలో అలైన్మెంట్ వర్క్, బుక్ టెక్స్ట్ బుక్ ,హ్యాండ్ బుక్ ను సరిగా వినియోగించుకోవాలని, బోధనను ప్రణాళిక బద్ధంగా బోధించాలని వర్క్ బుక్ లలో విద్యార్థులకు అభ్యాసాలు చేయించి కరెక్షన్ చేయాలని తెలియజేయడం జరిగింది. తర్వాత రెండవ తరగతి పిల్లలకు స్పాట్ అసెస్మెంట్ నిర్వహించడం జరిగింది. రాబోయే 2027 లో నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా మూడో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించనున్న తరుణంలో ప్రస్తుత రెండో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యానల్ బృంద సభ్యులు నాయికిని శ్రీనివాస్ , ఆదే శివాజీ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి మేడం మరియు సిఆర్పి శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జన వేడుకలు

కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి

కామారెడ్డి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు,గణేష్ నిమజ్జన మహోత్సవం ప్రశాంత వాతావరణంలో,వైభవంగా ముగిశాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా డిజే చప్పుల్లు లేకుండా డప్పు వాయిద్యాలు, డోలు విన్యాసాలతో భక్తి పారవష్యంతో కులమతాలకు అతీతంగా పండగ వాతావరణంలో శోభయాత్ర జరిగిందని కొనియాడారు. నవరాత్రుల ప్రారంభం నుండి నిమజ్జనం పూర్తి అయ్యే వరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక కృతజ్ఞతలున్ తెలియజేశారు. పట్టణ ప్రజల సహకారం, వివిధ గణేష్ మండలుల నిర్వాహకుల క్రమశిక్షణ వల్లనే నిమజ్జనోత్సవం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతమైందన్నారు. నిమజ్జన వేడుకలను పటిష్టంగా నిర్వహించడంలో రాత్రింబవళ్లు శ్రమించిన మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగానికి, అలాగే సహకరించిన మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఉదయం 9 గంటల వరకు సుమారు 451 వినాయక భారీ విగ్రహాలు నిమజ్జనం జరిగాయని, అదే విధంగా సుమారు వంద వరకు చిన్న విగ్రహాలు కూడా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కామారెడ్డి ని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ ఇదే విధంగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇస్గాం లో నక్షత్ర తాంబేలు

కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)

ఇస్గాం మూడవ నెంబర్ లో గల మనీష్ నివాసానికి రాత్రి కురిసిన వర్షానికి నక్షత్ర తాబేలు రావటం తో సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు వేంపల్లి సెక్షన్ ఆఫీసర్ శశిధర్ బాబు మరియు ఇస్గాం బీట్ ఆఫీసర్ ఎం వాణి, వాచార్ దేవ్ సింగ్, ఆ యొక్క నక్షత్ర తాబేలు ను ఆధీనంలోకి తీసుకొని సురక్షిత అడవి ప్రాంతంలోనికి వదిలి వేయడం జరిగిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. నక్షత్ర తాబేలు' యొక్క రక్షణ స్థాయిని 'వన్యప్రాణి (సంరక్షణ) చట్టం 1972, షెడ్యూల్-I లో ఉండటం వలన దీనికి పులి వంటి జాతులకు లభించే స్థాయిలోనే రక్షణ కల్పించబడింది. ఎవరైనా వన్య ప్రాణులను తమ ఇంట్లో పెంచిన, వేరే ప్రదేశాలకు తరలించిన సెక్షన్ 51 ప్రకారం కనీసం 3 సంవత్సరాల నుండి గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు కనీసం రూ. 25,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

నాగిరెడ్డిపేట,వుదయం

నాగిరెడ్డిపేట మండలం ధర్మారెడ్డి గ్రామంలో నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను ఎంపీడీవో గంగాధర్ శుక్రవారం పరిశీలించారు. పెన్షన్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు, దరఖాస్తుల్లో పొందుపరిచిన సమాచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సదరం ధ్రువపత్రంతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను అందుబాటులో ఉంచుకోవాలని ఎంపీడీవో తెలిపారు. దరఖాస్తుల పరిశీలన సమయంలో అవసరమైన పత్రాలను అధికారులు పరిశీలిస్తారని పేర్కొన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులందరి నూతన పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.

పీహెచ్‌సీలో హెచ్‌డీఎస్ సమావేశం

నాగిరెడ్డిపేట,వుదయం

నాగిరెడ్డిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం హెచ్‌డీఎస్ సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి బి. సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై చర్చించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బంది, మండలంలోని సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని సురేందర్ సూచించారు. త్వరలో సమావేశం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ వెంకట్‌రెడ్డి,గోపాల్‌పేట సర్పంచ్ వంశీ కృష్ణగౌడ్, నాగిరెడ్డిపేట సర్పంచ్ వెంకటి, గోలిలింగాల సర్పంచ్ రోజా, మండల వైద్యాధికారి డాక్టర్ సృజన్‌కుమార్, సూపర్‌వైజర్లు సునంద, సుభాషిణి, అనిల్ డేవిడ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మనస్థాపానికి గురైన యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య

- **సెప్టెంబరు 7న వివాహం**
- **వైవాహిక జీవితంపై మనస్తాపం చెందినట్లు కుటుంబ సభ్యుల వెల్లడి**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

నాగిరెడ్డిపేట,వుదయం

మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన సంధిల భానుప్రకాష్ (21) ఈ ఘటనలో మృతిచెందాడు. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. భానుప్రకాష్‌కు ఈనెల 7న వివాహం జరిగింది.భార్య వైవాహిక జీవితం కొనసాగించేందుకు ఇష్టం లేదని చెప్పడంతో భానుప్రకాష్ మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన భానుప్రకాష్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అతడి కోసం పరిసర ప్రాంతాల్లో వెతికారు.ఈ క్రమంలో వ్యవసాయ పొలంలోని ఓ చిన్న గుడిసెలో భానుప్రకాష్ ఉరివేసుకున్న స్థితిలో మృతిచెంది ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. సమాచారం అందుకున్న నాగిరెడ్డిపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. తన కుమారుడి మృతిపై ఎవరిపైనా ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి సంధిల పోచయ్య తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వందేమాతరం.. జాతీయ చైతన్యానికి ప్రతీక

- **ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యక్రమంలో వందేమాతరం గీతాన్ని ఆలపించాలి**
- **వేంపల్లి ప్రతాప్ ...ఆర్ఎస్ఎస్ ప్రాంత గ్రామ వికాస్ సహా సంయోజక్**

ఆర్మూర్ , సెప్టెంబర్ 25, వుదయం ప్రతినిధి :

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కమ్మర్‌పల్లిలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూర్ పాఠశాల ఆధ్వర్యంలో క్షత్రియ కళ్యాణ మండపం లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన వేంపల్లి ప్రతాప్ ...ఆర్ఎస్ఎస్ ప్రాంత గ్రామ వికాస్ సహా సంయోజక్ మాట్లాడుతూ.. బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో జాతీయ చైతన్యాన్ని రగిలించిన నినాదంగా నిలిచిందన్నారు. వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించారని, అనంతరం ఆయన రచించిన 'ఆనందమఠం' నవలలో భాగంగా 1882లో ప్రచురితమైందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఈ గీతం ప్రజల్లో దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. 1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్‌ను విభజించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమైందని ప్రతాప్ పేర్కొన్నారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం గీతం ప్రజలను ఏకం చేసే శక్తిగా మారిందన్నారు. బ్రిటిష్ వస్తువులను బహిష్కరించడం, స్వదేశీ వస్తువులను వినియోగించడం, జాతీయ విద్యను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు ఉద్యమంలో భాగమయ్యాయని వివరించారు. బెంగాల్‌కు మాత్రమే పరిమితం కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు స్వదేశీ ఉద్యమం విస్తరించిందని తెలిపారు. ఆంధ్ర ప్రాంతంలోనూ ఉద్యమం ఉధృతంగా సాగిందన్నారు. వందేమాతరం గీతం దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్న ఆయన..ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వందేమాతరం గీతాన్ని ఆలపించాలని కోరారు. ప్రతి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పల్లె గంగారెడ్డి ,పసుపు బోర్డు ఛైర్మెన్, భాజపా సీనియర్ నాయకులు, గటడి ఆనంద్, అడ్వకేట్, క్షత్రియ సమాజ్, రవినాథ్ జిల్లా కార్య దర్శి, పాఠశాల అధ్యక్షులు వంశీ,, కార్య దర్శి ప్రసన్న గౌడ్ ,సహా కార్యదర్శి రజినీకాంత్ ,పాఠశాల నిర్వాహకులు భాను తేజ్ గారు ,అభిమన్యు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ ,వివిధ పాఠశాలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం
- ఎన్నికల వరకు రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే లక్ష్యం
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్ డి ఎఫ్ నిధులు 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం అదనపు కార్యాలయాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజ కవర్గంలోని అన్ని కుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు యూఐడిఎఫ్ నిధులు 62.5 కోట్ల రూపాయలతో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులకు కోటికి తక్కువ కాకుండా నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు ఎన్నికల వరకు మాత్రమే రాజకీ యాలు ఉండాలని అభివృద్ధి మాత్రం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కొందరు కావాలనే జగిత్యాల అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రజలు ఈ విషయాన్ని గమనించా లని కోరారుప్రజలు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు కార్యక్రమాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే సూచించారు మన ధర్మాన్ని సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్య క్రమాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు వేయడం ఇష్టారీతిన వ్యవహరించడం తగదని ఇలాంటి చర్యలను పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలగ కుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం 119 కోట్ల రూపాయలతో జగిత్యాల మెడికల్ కళాశాల పనులు వేగంగా పూర్తవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు గత ప్రభుత్వంలో 14కోట్లు మంజూరు కాగా ఈ ప్రభుత్వం పూర్తి నిధులు కేటాయించిందన్నారు కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో 9 కోట్ల రూపాయలు చెల్లించగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మరో 9 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో మిగిలిన రోడ్లు డైనేజీ పనుల పూర్తికి అవసరమవు తాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వ

యంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు మోరపల్లి తాటిపల్లి చలిగల్ శివారుల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు జగిత్యాల నియోజకవర్గంలో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు 235కోట్ల రూపాయలతో 400కు పైగా పడకల సామర్థ్యంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం ఉంటుం దన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ కౌన్సిలర్ మ్యానపురి మహేష్ రాచర్ల విజయ్ మాజీ కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి వీరబత్తిని శ్రీనివాస్ మానాల కిషన్ ఎనగందుల శ్రవణ్ రాకేష్ తొలిప్రేమ శ్రీనివాస్ శరత్ రావు పవన్ వేణు పాలొజి సత్యం మహేష్ సంఘం సభ్యులు గంగిపెల్లి గంగవ్వ రాజేశం శంకర్ గంగరాజం రాచమల్ల శ్రీనివాస్ మర్రిపెల్లి సాగర్ రాచర్ల శ్రీనివాస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

జనసమీకరణపై కాంగ్రెస్ శ్రేణులకు ఆది దిశానిర్దేశం

వేములవాడ సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి) :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వేములవాడలో అర్బన్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సీఎం పర్యట నపై దిశానిర్దేశం చేశారు. గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు ఇచ్చిన మాటకు కట్టుబడి జనసమీకరణ చేపట్టాలని సూచించారు. నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనసమీకరణపై మండల, జిల్లా కమిటీలతోపాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందన్నారు,సీఎం సభ, ర్యాలీని విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని ఆది శ్రీనివాస్ కోరారు. పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి సభ విజయ వంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

అధికార పక్షం, అధికారుల వివక్షతపై సమరశంఖం

- ఒంటిమామిడిపల్లి అభివృద్ధి కోసం కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీలకు సర్పంచ్ వినతి!
- ఎస్సై అశోక్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- ఒంటిమామిడిపల్లి సర్పంచ్ ఆడెపు స్రవంతి

పర్వతగిరి,సెప్టెంబర్25(వుదయం ప్రతినిధి):

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి ఆనుకుని కేవలం ఆమడ దూరంలో ఉన్నప్పటికీ ఒంటిమామిడిపల్లి గ్రామం ఇంతవరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంపై గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలనే పట్టుదలతో ఉన్న తమకు అధికార పక్షం, కొందరు అధికారుల నుంచి తీవ్ర వివక్ష ఎదురవుతోందని వారు మండిపడుతున్నారు.

కలెక్టర్ గ్రివెన్స్‌లో మహిళలతో కలిసి వినతి:

తాను స్వతంత్ర అభ్యర్థిగా గెలవడమే నేరమన్నట్లుగా, అధికార పార్టీలో చేరలేదనే కక్షతో గ్రామానికి ఇదివరకే మంజూరైన సీసీ రోడ్లు, అంగన్‌వాడీ, మహిళా సంఘం భవనాల నిధులను రద్దు చేయడంపై సర్పంచ్ స్రవంతి గళమెత్తారు. గ్రామాభివృద్ధి నిధులు మంజూరు చేయాలని, సహాయ సహకారాలు అందించాలని కోరుతూ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఇటీవల జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, డిఆర్డిఏ పిడి, పి.ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లను కలిసి విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు. ముఖ్యంగా గ్రామంలో నిలిచిపోయిన మహిళా సంఘ భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ గ్రామ మహిళా సోదరీమణులందరినీ స్వయంగా తీసుకొని వెళ్లి కలెక్టర్ గ్రివెన్స్ (ప్రజావాణి) లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

మండల సర్వసభ్య సమావేశంలో నిలదీత:

ఇటీవల మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమా వేశంలోనూ ఒంటిమామిడిపల్లి సర్పంచ్ స్రవంతి ఈ వివక్షను తీవ్రంగా ఖండించారు. "మా పార్టీలో చేరితేనే నిధులు ఇస్తాం" అంటూ కొందరు నాయకులు ఒత్తిడి తెస్తున్నారని సభలో వాపోయారు. అలాగే పాఠశాల సమస్యపై మాట్లాడటానికి వెళ్తే ప్రోటోకాల్ గౌరవం ఇవ్వకుండా ఐనవోలు ఎస్సై కొంక అశోక్ దురుసుగా ప్రవర్తించి, పాఠశాల గదిలోంచి బయటకు పంపడంపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రజల ఆకాంక్షను గౌరవించి, రాజకీ యాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని సర్పంచ్ డిమైండ్ చేస్తున్నారు.

పీఓఎస్ నమోదు లేకుండా ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

- జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు
- ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీ
- రూ.23.22 లక్షల ఎరువులు సీజ్

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 25 (వుదయం బ్యూరో):

పీఓఎస్ మెషీన్ లో నమోదు చేయకుండా ఎరువులు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.యశ్వంత్ రావు హెచ్చరించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగార్జున ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఎరువుల దుకాణంపై గురువారం సాయంత్రం 7 గంటలకు వ్యవసాయ మరియు పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. పీఓఎస్ మెషీన్ లో రైతుల వివరాలు నమోదు చేయకుండా 2,309 బస్తాల ఎరువులను విక్రయించినట్లు గుర్తించారు. దీంతో దుకాణంలో నిల్వ ఉన్న రూ.23.22 లక్షల విలువైన 2,068 బస్తాల వివిధ రకాల ఎరువులను అధికారులు సీజ్ చేశారు. సీజ్ కు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోను న్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు మాట్లాడుతూ జిల్లాలోని అందరు ఎరువుల డీలర్లు తప్పనిస రిగా నిబంధనలు పాటించాలన్నారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ లో బుక్

చేసుకున్న రైతులకు మాత్రమే పీఓఎస్ లో నమోదు చేసిన తర్వాతే ఎరువులు విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా విక్రయిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ మరియు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రైతులకు పారదర్శకంగా ఎరువులు అందేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీ లో డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల సేవలు కీలకం

క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో కీలక మని క్లాస్ మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), వ్యాక్సిన్ సెంటర్ లో విధులు నిర్వహి స్తున్న ఫార్మసిస్టులను క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఫార్మసీ ఆఫీసర్లు మలిపెద్ది సురేష్ కుమార్, ఆకుతోట రాణి, కుమార్, సంపత్, రజిని, చిక్కే చంద్రమౌళి, ఈసం సురేష్, కర్లే గోవర్ధన్, ముమ్మాల తులసిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాస రాఘవేందర్ మాట్లాడుతూ క్లాస్ మేట్ క్లబ్ నిర్వహిస్తున్న 365 రోజులు – 365 కార్యక్రమాల్లో భాగంగా 268వ రోజు ఫార్మసి స్టులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. మండల పంపిణీతో పాటు ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో వారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో క్లాస్ మేట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కె.పి. ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో నేత్రపర్వంగా ఆర్యవైశ్య గణపతి నిమ జ్జనోత్సవం

ధర్మపురి,సెప్టెంబర్ 25(వు దయం ప్రతినిధి):

ధర్మపురి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్ఠించిన గణపతి నిమజ్జనోత్సవం శుక్రవారం అట్ట హాసంగా ముగిసింది. పట్టణం లోని ఆర్యవైశ్య సత్రంలో కొలు వుదీరిన వినాయకుడికి భక్తులు కనులారా పీఠ్కోలు పలికారు. మండల అధ్యక్షుడు సాయిని. శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య సం ఘ అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్ నేతృత్వంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,ఉత్తర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం చేపట్టిన నిమజ్జన శోభాయాత్ర పట్టణ పురవీధుల్లో కోలాహలంగా సాగింది.ఆర్య వైశ్య మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంప్రదాయ కోలా టాలతో అల రించారు. చిన్నపిల్ల ల నుంచి పెద్దల వరకు అందరూ ఒకే రకమైన దుస్తులు ధరించి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రను ముందుకు నడిపించారు.త్రిపుర నాట్యమం దలి విద్యార్థులు ప్రదర్శిం చిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో మంత్రముగ్ధులను చేశాయి.ఈ వేడుకల సందర్భం గా మండపానికి విచ్చేసిన చిన్నారు లకు,త్రిపుర నాట్యమం దలి నిర్వాహకురాలు లతను పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్య క్షుడు పిన్న శ్రీనివాస్ ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజే శారు. అదేవిధంగా, తమకు వేదికపై ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతగా నిర్వాహకురాలు లత కూడా పిన్న శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి రవీందర్, కొండ రవీందర్, కొండ వినయ్ కుమార్,రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్, కూరగాయల సంతోష్,చౌదారపు సతీష్,చెట్ల మహేష్, గునిశెట్టి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

మూడు వారాలైనా జాడేది?

పైడిగుమ్మల్‌లో యువకుడి అదృశ్యంతో కుటుంబంలో ఆందోళన

కోహీర్, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన బుర్కె సుధాకర్ (25) అదృశ్యమయ్యాడు. గత మూడు వారాలుగా సుధాకర్ కనిపించకపోవ డంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందు తున్నారు.ఆయన కోసం కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశారు. తెలిసిన ప్రాంతాల్లో కూడా విస్తృతంగా గాలింపు చేపట్టారు. అయినప్పటికీ ఇప్పటివరకు సుధాకర్ ఆచూకీ లభించలేదు. మూడు వారాలు గడుస్తున్నా ఎలాంటి సమాచారం లేక పోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మరింత పెరిగింది. సుధాకర్ ఫోటోను కుటుంబ సభ్యులు పరిచయస్తులకు పంపిస్తూ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సహ కరించాలని కోరుతున్నారు. ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరైనా చూసినట్ల యితే వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సుధాకర్‌తో మాట్లాడిన వారు లేదా ఆయనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు కూడా తెలియజేయాలని కోరారు. చిన్న సమాచారం అయినా ఆయన ఆచూకీ తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలిసిన వారు ఆలస్యం చేయకుండా కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని కోరారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనతో సుధాకర్ కోసం ఎదురుచూస్తున్నారు. సుధాకర్ ఆచూకీ కనుగొనేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం తెలిసిన వారు 93905 15009 నంబర్‌కు వెంటనే ఫోన్ చేయాలి.అని కుటుంబికులు తెలియజేసారు.

రాచన్న స్వామి సన్నిధిలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్‌తో కలిసి స్వామివారి దర్శనం

కోహీర్, సెప్టెంబరు 25 (వుదయం ప్రతినిధి):

కోహీర్ మండలంలోని బడంపేట్ గ్రామంలో కొలువు దీరిన ప్రముఖ దేవస్థానం శ్రీ రాచన్న స్వామివారిని జహీరా బాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ శుక్రవారం దర్శించు కున్నారు. మాజీ మంత్రి, జహీ రాబాద్ ఇన్‌చార్జి డా. ఏ. చంద్ర శేఖర్‌తో కలిసి ఆలయానికి చేరుకున్న ఎంపీకి స్థానిక నాయకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ప్రాంత అభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాచన్న స్వామివారి దర్శనం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొంది. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పైడిగుమ్మల్ మాజీ ఎంపీటీసీ బి. జ్ఞానారత్నం, కాంగ్రెస్ యువ నాయకులు బుచ్చనెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాచన్న స్వామి ఆలయానికి ఉన్న ప్రాధాన్యతను నాయకులు ప్రస్తావిస్తూ, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందించాలని ఆకాంక్షించారు.

గణేశుని నిమజ్జన శోభాయాత్ర పూజలో ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ

కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)

కాగజ్ నగర్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి శోభాయాత్ర సందర్భంగా గణపతి పూజలో పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఎమ్మెల్సీ దండె విటల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని కృప వలన అన్ని విఘ్నాలు తొలగిపోయి ప్రజలు సుఖ:సంతోషా లతో వర్ధిల్లాలని వేడుకున్నారు. అనంతరం సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు తాటి శ్రీనివాస్, అరుణ్ కుమార్ లోయా, దెబ్బటి శ్రీనివాస్, నాయకులు సిందం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, గజ్జెల లక్ష్మణ్, శివా గౌడ్, వీరభద్ర చారి, సాయి చరణ్ తదిత రులు పాల్గొన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తప్పించాలి

- భారతదేశంలో ఆయన నాయకత్వంలో జరిగిన ఎన్నికలను సమీక్షించాలి
- భారత ప్రజల ప్రజాస్వామ్య హక్కులను రక్షించి, పునరుద్ధరించాలి!
- CPI ML న్యూ డెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె. రాజన్న

పెద్దపల్లి, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి)

భారత ఎన్నికల సంఘానికి సంబంధించిన జ్ఞానేశ్ కుమార్ నాయకత్వంలో భారత ఎన్నికల సంఘం చాలా కాలంగా తన అధికార పరిధిని, భారత రాజ్యాంగం నిర్దేశిం చిన పరిమితులను ఉల్లంఘిస్తూ పనిచేస్తోందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.దీని ఫలితంగా లెక్కలేనన్ని మంది భారతీయ పౌరులు తమ ఓటు హక్కును మాత్రమే కాకుండా, తమ పౌరసత్వ హక్కును కూడా చట్టవిరుద్ధంగా కోల్పోయారు. ఈ దర్యాప్తు నివేదిక ప్రకారం, ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పది నెలల కాలంలో కనీసం పది సందర్భాల్లో అధికారికంగా అభ్యంత రాలు వ్యక్తం చేశారు. మొత్తం కమిషన్ తరపున తీసుకున్న నిర్ణయాలను వారు "అనధికారికమైనవి మరియు చట్టవిరు ద్ధమైనవి"గా పేర్కొన్నారు.

ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈసారి ఈ ఆరోపణలు ప్రతిపక్ష పార్టీల నుంచి లేదా సివిల్ సొసైటీలోని "అర్బన్ నక్సల్స్" నుంచి రావడం లేదు. ఈ విభేదం స్వయంగా ఎన్నికల సంఘం లోపలి నుంచే వచ్చింది. ఓటు హక్కును కోల్పోయిన లక్షలాది మంది పౌరులు చేస్తున్న ఆరోపణలకు ఇది మరింత ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ భారత ఎన్నికల సంఘాన్ని తన వ్యక్తిగత సంస్థలా నడిపారని, తన సహచరు లను పక్కన పెట్టి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (S.I.R.)ను బలవంతంగా అమలు చేశారని ఆరోపించబడుతోంది. దీని ద్వారా పేదలు, వలస కార్మికులు, మైనారిటీలు, అణగారిన వర్గాలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలతో సహా లక్షలాది మంది భారతీయుల ఓటు హక్కు హరించబడింది. దీనితో పాటు రాజ్యాంగం హామీ ఇచ్చిన పౌరసత్వ హక్కు, గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు కూడా వారికి దూరమ య్యాయి. ఈ వెల్లడి తర్వాత, S.I.R. ద్వారా మార్చబడిన ఓటర్ల జాబితా ఆధారంగా నిర్వహించబడిన ప్రతి ఎన్నికల చెల్లుబాటుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదే కారణంగా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాలుగా తమను తాము ప్రకటించుకునే ప్రతి ప్రభుత్వ చట్టబద్ధత కూడా ప్రశ్నా ర్థకమవుతోంది. ఈ మొత్తం కుట్రకు ప్రధాన సూత్రధారి జ్ఞానేశ్ కుమార్ అని ఆరోపించబడుతోంది. జ్ఞానేశ్ కుమార్‌పై తక్షణమే అభిశంసన (Impeachment) ప్రక్రియను ప్రారంభించాలి. అలాగే ఆయనతో పాటు ఈ నిర్ణయాల్లో భాగస్వాములైన ఎన్నికల సంఘంలోని ప్రతి సీనియర్ అధికారిపై నిష్పక్షపాతమైన, స్వతంత్ర, కాలపరిమి తితో కూడిన దర్యాప్తు నిర్వహించాలనీ డిమాండ్ చేస్తున్నాం. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (S.I.R.)ను తక్షణమే రద్దు చేయాలి. భారత ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకత, జవాబుదారీతనానికి రాజ్యాంగపరమైన హామీ కల్పించే విధంగా రాజ్యాంగంలో సవరణ చేయాలి. తద్వారా ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ కార్యనిర్వాహక వ్యవస్థ నియంత్రణ నుంచి రక్షించబడేలా చూడాలి.

గణపయ్యకు.. ఘనంగా వీడ్కోలు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 25 (వుదయం ప్రతినిధి):

'గణపతి బప్పా మోరియా.. మళ్లీ రావయ్యా గణపయ్యా..' అంటూ భక్తిగీతాల స్వరాలు.. వాటికి జత కలిసిన డప్పుల దరువులు.. యువత కేరింతలు.. నృత్యాలతో ఆదిలాబాద్ నగరం గణేశ్ నిమజ్జన వేడుకల్లో మునిగిపోయింది. తొమ్మిది రోజుల పూజల అనంతరం శుక్రవారం గణనాథులు ఒక్కొ క్కటిగా మండపాల నుంచి బయలుదేరి శోభాయాత్రలో కల వడంతో ప్రధాన వీధులు భక్తజన సందోహంతో నిండిపో యాయి. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తర లివచ్చి గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక్ చౌక్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ నుంచి సార్వజనిక శోభాయాత్ర ప్రారం భమైంది. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లారు. ఆదిలాబాద్ కుమార్‌పేట్‌లోని కుమార్ జనతా గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణేశుడి నిమజ్జనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న సంప్రదాయంలో భాగంగా నూతి మీద ప్రతిష్ఠించిన గణపతిని అదే నూతిలో నిమజ్జనం చేశారు. మోటార్ పైపుల ద్వారా నీటిని విగ్రహంపైకి పంపిస్తూ నూతిలోనే నిమజ్జనం చేసే ఈ ప్రత్యేక విధానం ఆదిలాబాద్ గణేష్ ఉత్సవాల్లో ప్రత్యేకతగా నిలిచింది. నిమజ్జనోత్సవాల సందర్భంగా పోలీస్ యంత్రాంగం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. 600 మంది పోలీస్ సిబ్బందిని మోహరించడంతో పాటు 600 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించారు. పట్